మహబూబ్‌నగర్
వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



# ప్రతి సమస్యనూ పరిష్కరిస్తాం

### ఫోన్ ఇన్ కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలు
### తెలుసుకున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి, జూలై 2 ప్రభాతవార్త:** నియోజకవర్గ ప్రజల ప్రతి సమస్యను పరిష్కరిస్తానని వనపర్తి శాసనసభ్యులు తుడి మేఘారెడ్డి అన్నారు. బుధవారం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఫోన్‌ఇన్ కార్యక్రమం ద్వారా ఎమ్మెల్యే ప్రజా సమస్యలను తెలు సుకున్నారు. ఈ సందర్భంగా పలు గ్రామాల నుంచి ఫోన్ ద్వారా తమ సమస్యలను ప్రజలు ఎమ్మెల్యేకు వివరించారు. ఇందిరమ్మ ఇండ్లు, సీసీ రోడ్లు, మురుగు కాలువలు, ఆర్‌టిసి బస్సు సౌకర్యం, హిందూ స్మశాన వాటిక స్థలం కేటాయింపు, వనపర్తి జిల్లా కేంద్రం చుట్టూ అభివృద్ధి చేసే విధంగా చర్యలు, పీర్లగుట్ట చదును, లాంటి అనేక సమస్యలను ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకోవడం అందుకు ఆయన సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కార కోసం వెంటనే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని ప్రతి ఒక్కరు తనను ఒక కుటుంబ సభ్యునిగా భావించాలని తనతో నేరుగా మాట్లాడి సమస్యలను వివరించవచ్చునని ఆయన సూచించారు.



ఫోన్ ఇన్ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

కందనూలు

# బాధ్యత నాది..

- అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు
- ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి



ఇందిరమ్మ ఇంటి యజమానిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి

**బిజినేపల్లి, జులై 2 ప్రభాతవార్త:** ప్రతిష్టాత్మకంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ కందనులు అభివృద్ధి బాధ్యత నాదిగా ముందుకు సాగుతానని ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్‌రెడ్డి అన్నారు. పాలెం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ళకు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు నిరంతరం ప్రక్రియ అని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని చెప్పారు. ఆనాడు కాంగ్రెస్ హయాంలో 25 లక్షల ఇళ్లు మంజూరు చేస్తే ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం పది సంవత్సరాలు బడుగు, బలహీన వర్గాల ప్రజలను విస్మరించిందని విమర్శించారు. తిరిగి ఇప్పుడు ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేశాక ప్రతి నియోజకవర్గానికి రూ.3500 చొప్పున ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యావని తెలిపారు. పేదల ఆకాంక్షలు నెరవేరుస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ముందుకు సాగుతున్నారన్నారు. ఇందిరమ్మ పాలనలో ప్రజల దగ్గరికి వెళ్లాలన్న మార్పు తీసుకువచ్చామని ప్రజలకు జవాబుదారీగా ఉంటామన్నారు. త్వరితగతిన ఇళ్లు పూర్తి చేసుకొని ప్రభుత్వం అందిస్తున్న రూ.5 లక్షల ఆర్థిక సాయం పొందాలని సూచించారు. కార్యక్రమాల్లో ఎంపీడీవో కథలప్ప, మిద్దె రాములు, వెంకట్ స్వామి, అమృత్ రెడ్డి, గంగన మోని తిరుపతయ్య, మస్కూరి శంకర్, గోవిందు రామకృష్ణ, జయకృష్ణ, పరశురాములు, చికొండ్రా రాములు, ఆంజనేయులు, నరేందర్ గౌడ్ రామన్ గౌడ్, సైదులు, పాషా, నజీర్, కిజర్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

అర్జీల పరిష్కారంలో

# అలసత్వం వద్దు

- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి
- వృద్ధుల దివ్యాంగుల ప్రత్యేక ప్రజావాణి
- గత సమస్యలపై సమీక్ష



ఫిర్యాదులను స్వీకరిస్తున్న కలెక్టర్ విజయేంద్ర బోయి

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 2 ప్రభాతవార్త:** వృద్ధులు, దివ్యాంగుల ప్రత్యేక ప్రజావాణిలో అందిన అర్జీలు సంబంధిత అధికారులు సత్వరం పరిష్కారం చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. ప్రతినెలా మొదటి బుధవారం స్థానిక అర్బన్ తహశీల్దార్ కార్యాలయంలో వయో వృద్ధులకు,దివ్యాంగుల కు నిర్వహించిన ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమంలో ఆమె పాల్గొని వృద్ధులు, దివ్యాంగుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. బుధవారం నిర్వహించిన ప్రజా వాణిలో వృద్ధులు,దివ్యాంగుల నుండి 19 అర్జీలు అందినట్లు తెలిపారు. గత నెల ప్రజావాణి సందర్భంగా వచ్చిన సమస్యల పరిష్కారంపై సమీక్ష నిర్వహించారు. గత ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన అర్జీలపై ఆయా శాఖల అధికారులతో సమీక్షించారు వృద్ధులు, దివ్యాంగుల ప్రత్యేక ప్రజావాణిలో వచ్చిన అర్జీల పట్ల నిర్లక్ష్యం వహిస్తే – మిగతా3లో..

పప్పు దినుసుల పంటలు

# అధికంగా సాగు చేయాలి



విత్తనాల మినీకిట్స్‌ను పంపిణీ చేస్తున్న కలెక్టర్ విజయేంద్ర బోయి, డీఏవో

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 2 ప్రభాతవార్త:** రైతులు పప్పు దినుసుల పంటలు అధికంగా సాగు చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. బుధవారం మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో వ్యవసాయ శాఖ – మిగతా3లో..

అబద్ధాల పునాదులమీద

# పదేండ్ల పాలన

- కాళేశ్వరం పేరిట లక్ష కోట్ల దోపిడీ
- కాంగ్రెస్‌ది మాట తప్పని ప్రభుత్వం
- మహిళల ఫుడ్ ఫెస్టివల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎంఆర్
- మహిళా సంఘాలకు రూ.కోటి చెక్కును అందజేత



ఫుడ్ ఫెస్టివల్ స్టాల్స్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే జీఎంఆర్ దంపతులు

**భూత్పూర్,జూలై 2,ప్రభాతవార్త :** మాజీ సీఎం కేసీఆర్ అబద్ధాల పునాదుల మీద తన పదేండ్ల పాలన సాగించారని దేవరకద్ర ఎమ్మెల్యే గవినోళ్ల మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్) విమర్శించారు. కాశేశ్వరం పేరిట లక్షల కోట్ల దోపిడికి పాల్పడ్డారని ఆరోపించారు. దాదాపుగా ఎనిమిది లక్షల కోట్ల అప్పులను రాష్ట్ర ప్రజలపై రుద్ది రాష్ట్రాన్ని అప్పుల సుడిగుండంగా మార్చారని విమర్శించారు.గత ప్రభుత్వం చేసిన అప్పులకు సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నెలకు రు.6వేల కోట్లు వడ్డీ చెల్లిస్తోందని అన్నారు.పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ మహిళా సంక్షేమం కోసం చేసింది శూన్యమని పేర్కొన్నారు.బుధవారం భూత్పూర్ పట్టణ మున్సిపాలిటీ మహిళా సంఘాలు,ఆర్పీలు,ఓపీ మహిళలు నిర్వహించిన ఫుడ్ ఫెస్టివల్‌ను ఎమ్మెల్యే జీఎంఆర్ సతీసమేతంగా తన సతీమణి కవితతో కలిసి ప్రారంభించి ఒక్కొక్క స్టాల్‌ను సందర్శించి పరిశీలించారు.అనంతరం ఏర్పాటైన సమావేశంలో ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ అధికారం చేపట్టిన వెంటనే వారం రోజుల్లో మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించామన్నారు. మహిళలకు ఉచిత ప్రయాణం వల్ల ప్రభుత్వం ఆర్టీసీకి రూ.ఐదిన్నర వేల కోట్ల రూపాయలు చెల్లించిందని తెలిపారు.తమ ప్రభుత్వం మహిళాభ్యుదయం కోసం ఆహర్నిశలు శ్రమిస్తోందన్నారు. ఉచిత ప్రయాణంతో పాటు 200యూనిట్ల లోపు గృహాలకు ఉచిత విద్యుత్తు సరఫరా,వంటగ్యాస్ సిలెండర్‌పై రు.ఐదొందల సబ్సిడీ,మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు, సోలార్ ప్లాంట్ ప్రతి మండలంలో మహిళా సంఘాల గ్రూపుకు కేటాయిస్తున్నామని,మహిళా సంఘాల బలోపేతానికి ఆర్టీసీ బస్సును కేటాయించి వారి ఆర్థిక స్వావలంభన చేకూరుస్తున్నామని తెలిపారు.మహిళా సంఘాల గ్రూపులో సభ్యురాలు ప్రమాదవశాత్తు మరణిస్తే తీసుకున్న రుణం మాఫీతో పాటు మృతురాలి కుటుంబానికి రు.10లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నామని పేర్కొన్నారు. మహిళలే యజమానులుగా వ్యవహరించాలని ఇందిరమ్మ ఇండ్లు మహిళలకే కేటాయిస్తున్నట్లు తెలిపారు.గత ప్రభుత్వం పదేళ్ల కాలంలో ఏ ఒక్క రేషన్‌కార్డు మంజూరు చేయలేదని, ప్రస్తుతం తమ కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి కుటుంబ సభ్యులకు కొత్తగా రేషన్‌కార్డులు పంపిణీ చేస్తున్నామని తెలిపారు.



ఫుడ్ ఫెస్టివల్ సదస్సులో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే మధుసూధన్‌రెడ్డి

**లక్షల కోట్లు దోచుకున్న గత పాలకులు**

గత పదేండ్ల కాలంలో మాజీ సీఎం,మాజీ మంత్రులు,మాజీ ఎమ్మెల్యేలు లక్షల కోట్లు దోపిడి చేశారని ఆరోపించారు.మూడు వేల ఎకరాల ఫాంహౌస్‌ను మాజీ కేసీఆర్ సంపాదించుకున్నారని,ఈ ప్రాంత మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి తాను ఎమ్మెల్యే కాకముందు కేవలం పదెకరాల పొలం మాత్రమే ఉండేదని,ప్రస్తుతం వందల ఎకరాలలో ఫాంహౌస్‌లు సొంతం చేసుకున్నాడని ఆరోపించారు.ప్రజల్ని దోచుకుని గత పాలకులు దోపిడి దొంగలుగా వ్యవహరించారని ఆరోపించారు.

**ఫుడ్ ఫెస్టివల్ స్టాల్స్‌ను సందర్శించిన ఎమ్మెల్యే దంపతులు**

భూత్పూర్‌లోని కేవీన్ ఫంక్షన్ హాల్‌లో పట్టణ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మహిళా సంఘాలు,ఆర్పీలు,ఓపీలు నిర్వహించిన ఫుడ్ ఫెస్టివల్ స్థాల్స్‌ను ఎమ్మెల్యే జీఎంఆర్,కవిత దంపతులు సందర్శించి పరిశీలించారు.స్టాల్స్‌ను చక్కగా నిర్వహించిన మహిళా సంఘాలను,సహకరించిన మున్సిపల్ కమిషనర్ నూరుల్ నజీబ్‌ను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు.

**మహిళా సంఘాలకు రు.కోటి చెక్కును అందజేత**

భూత్పూర్ మున్సిపల్ పరిధిలోని మహిళా సంఘాలకు ప్రభుత్వం మంజూరు చేసిన రు.కోటి చెక్కును ఎమ్మెల్యే జీఎంఆర్ దంపతులు అందజేశారు.ఇదేవిధంగా విద్యుదాఘాతానికి గురై మృతిచెందిన మహిళా సంఘ సభ్యురాలు నాగమ్మ కుటుంబానికి ప్రభుత్వం మంజూరు చేసిన రు.10లక్షల చెక్కును ఎమ్మెల్యే జీఎంఆర్ అందజేశారు.

**మున్సిపల్ సిబ్బంధికి రేయిన్ కోర్డులు పంపిణీ**

వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుధ్య సిబ్బంధికి ఎమ్మెల్యే జీఎంఆర్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి,మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు పద్మమ్మతో పాటు నాయకులు నర్సింహ్మారెడ్డి,లిక్కి విజయ్‌కుమార్‌గౌడ్, గోవర్ధన్‌గౌడ్, సంజీవరెడ్డి,వెంకటనారాయణ,మొల్గర నర్సింహులు,రేకులపాటి భూపతిరెడ్డి, రవీందర్‌రెడ్డి,వడ్డె శ్రీనివాసులు, దెంది లక్ష్మీకాంత్‌రెడ్డి, బోరింగ్ నర్సింహులు,గడ్డం ఎల్లప్ప, రాంరెడ్డి, వెంకటేష్, బజారు పరుశురాం, నాన్యావత్ వెంకటేష్, అఫ్రోస్, సబేర్, మున్సిపల్ కమిషనర్ నూరుల్ నజీబ్‌తో పాటు ఆర్పీలు విజయలక్ష్మి, సువర్ణ, బాలస్వామి, అనురాధ, కల్పన, ధనలక్ష్మి పాల్గొన్నారు.

# తెలంగాణకు శాపంగా బనకచర్ల

- రాష్ట్రంలో ప్రముఖ కాంట్రాక్టులన్నీ చంద్రబాబు కోవర్టులకే..
- లేఖలు రాసినంత మాత్రాన బనకచర్ల ఆగదు
- ఆంధ్రోళ్లు మంచిగా చెబితే వినరు..
- కాంట్రాక్టులు, కరెంటు, రావలసిన బిల్లులు ఆపేయండి
- మంత్రి ఉత్తమ్‌కు ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి సూచన

**బాలానగర్, జూలై 2 ప్రభాతవార్త :** తెలంగాణ ప్రాంతానికి శాపంగా మారనున్న ఏపీ బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణాన్ని ఆపాలంటే లేఖలు రాసినంతమాత్రాన సరిపోదని, తెలంగాణలో ఉన్న చంద్రబాబు కోవర్టులను టైట్ చేస్తేనే ఆ ప్రాజెక్టు ఆగే అవకాశం ఉందని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి రాష్ట్ర సాగునీటిపారుదల శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి సూచించారు. బాలానగర్ మండలం మోతీఘనపూర్ గ్రామంలో బుధవారం ముడా నిధులతో చేపట్టిన సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణాలకు శంఖుస్థాపన చేసారు. అలాగే గ్రామంలో సిఎస్ఆర్ నిధుల ద్వారా నిర్మించిన పాఠశాల భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ, ఏపీ సీఎం చంద్రబాబు కోవర్టులు ఈరోజు తెలంగాణలో ఉన్నారని తెలంగాణలో పెద్ద కాంట్రాక్టులన్నీ వాళ్లే చేస్తున్నారని చెప్పారు. ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణాలు, రోడ్డు కాంట్రాక్టులు, హైదరాబాద్ లో దందాలు కూడా వాళ్లే చేస్తున్నారని పేర్కొన్నారు. ఆ కోవర్టులకు మొత్తం నల్లా కలెక్షన్లు కట్ చేయండి, కరెంటు కనెక్షన్లు కట్ చేయండి, ఇరిగేషన్ ప్రాజెక్టులలో ఒక్క రుపాయి లేకుండా వాళ్లను కట్ చేయండి అని సూచించారు. అప్పుడు వాళ్లే వెళ్లి చంద్రబాబు కాళ్లు పట్టుకొని బనకచర్ల బంద్ చేయిస్తారని అనిరుధ్ రెడ్డి అభిప్రాయపడ్డారు. మంచిగ చెబితే ఆంధ్రోళ్లు వినరని, ఈ పని చేస్తే వారం రోజుల్లో బనకచర్ల బంద్ అవుతుందని చెప్పారు. తాను ఈ విషయంగా చేస్తున్న సూచనను గమనించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ను కోరారు.



సిసిరోడ్లు,డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేస్తున్న దృశ్యం

**మేము చేసిన అభివృద్ధికి సాక్ష్యం**

గత పదేళ్లలో మోతీఘనపూర్ గ్రామానికి ఏం చేసారో ప్రజలు ఆలోచించుకోవాలని అనిరుధ్ రెడ్డి గ్రామస్తులను కోరారు. అభివృద్ధి చేయకపోగా ఈ గ్రామానికి రావాల్సిన 4.50 కోట్ల మూడా నిధులు మహబూబ్‌నగర్‌కి మళ్లించారని విమర్శించారు. తనకు మోతీఘనపూర్ గ్రామంతో అనుబంధం ఉందని అందుకే అభివృద్ధి పనుల్లో ఈ గ్రామానికి ప్రాధాన్యత ఇస్తున్నానని తెలిపారు. అందులో భాగంగానే ఈ 50 లక్షల నిధులు సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజ్ కోసం మంజూరు చేశామన్నారు. ఇప్పటివరకు గ్రామంలో రూ. 3 కోట్లు రైతు రుణమాఫీ ఇచ్చామని తెలిపారు. గత ప్రభుత్వ 10 ఏళ్ల హయాంలో ఒక్క ఇందిరమ్మ ఇళ్లయినా,రేషన్ కార్డు అయినా ఇచ్చారా? అని ప్రశ్నించారు. తమ ప్రభుత్వంలో 28 ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేసామని, 157 కొత్త రేషన్ కార్డులు కూడా మంజూరయ్యానీ వెల్లడించారు. సీఎస్ఆర్ ఫండ్స్ ద్వారా రూ.15 లక్షలు పాఠశాల అదనపు గదుల నిర్మాణానికి ఇచ్చామని గుర్తు చేశారు. మోతీఘనపూర్ గ్రామాన్ని చూస్తే పదేళ్లలో లక్ష్మారెడ్డి చూపిన నిర్లక్ష్యం, తాను సంవత్సర కాలంలో నేను చేసిన అభివృద్ధి ఏమిటో అర్థమౌతుందని అన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని నిధులు తీసుకొచ్చి గ్రామాన్ని మరింతగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.

# విద్యార్థులకు విద్యా పాఠాలు బోధించిన కలెక్టర్ బాదావత్ సంతోష్

- సిర్సవాడ పాఠశాలపై ఆకస్మిక తనిఖీ
- మధ్యాహ్న భోజన నాణ్యతపై ప్రత్యేక దృష్టి
- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూలై 2 ప్రభాతవార్త:** తాడూరు మండల పరిధిలోని సిర్సవాడ గ్రామంలోని జడ్పీఎస్ఎస్ ఉన్నత పాఠశాలను బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థులకు పాఠశాలలో నిర్వహణ, శుభ్రత, మధ్యాహ్న భోజన, నాణ్యత వంటి అంశాలను ఆయన స్వయంగా పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం విషయంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, ప్రధానోపాధ్యాయులు, వంటగదిలో పనిచేసే సిబ్బందికి తగిన సూచనలు ఇచ్చారు. విద్యార్థుల ఆరోగ్యం, పోషణపై ప్రభుత్వం ఎంతో శ్రద్ధ తీసుకుంటుందని, మధ్యాహ్న భోజనాన్ని నాణ్యత ప్రమాణాలు పాటించాలని, జిల్లా కలెక్టర్ సూచించారు. విద్యార్థులకు అందించే పాఠ్యపుస్తకాలు,ఏకరూప దుస్తులు, నోటు పుస్తకాలను విద్యార్థులకు అందరికీ అందించారా లేదా అని విద్యార్థులతో కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో మమేకమై, వారితో స్వేచ్ఛగా మాట్లాడుతూ, తాము ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రశ్నలు వేయడం ద్వారా వారి అభిప్రాయాలను జిల్లా కలెక్టర్ సేకరించారు. అనంతరం 10వ తరగతి లెక్కలు బోధించారు. వారితో లెక్కలు చేయించి సందేహాలు తీర్చారు. 10వ తరగతి విద్యార్థులకు లెక్కల పాఠం బోధించారు. తాను విద్యార్థిగా ఉన్నప్పుడు లెక్కల పట్ల ఉన్న ఆసక్తిని గుర్తు చేసుకుంటూ, పాఠాన్ని తాను నేరుగా బోధించారు. విద్యార్థులతో లెక్కలు చేయించి, వారి సందేహాలను చక్కగా నివృత్తి చేయడం చూసి విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. కలెక్టర్ లెక్కలు చెప్పడం చూసి చాలా బాగుంది, మేము ఎప్పుడూ మర్చిపోము అని కొందరు విద్యార్థులు పేర్కొన్నారు. సీజనల్ వ్యాధుల విషయంలో విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, రోగాల బారి నుంచి తమను తాము రక్షించుకోవడంలో అవసరమైన జాగ్రత్తలు పాఠశాలల్లోనే కాకుండా ఇంట్లో కూడా పాటించాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సూచించారు.



విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్న జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

# వేధిస్తే కఠిన చర్యలు

- మహిళల రక్షణకు మేమున్నామనే భరోసా ఇవ్వాలి
- షీ టీమ్, చట్టాలపై విద్యాలయాల్లో అవగాహన కల్పించాలి
- వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ

**వనపర్తి క్రైమ్, జూలై 2 ప్రభాతవార్త :** ఈవ్‌టీజింగ్‌కు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ షీటీమ్, భరోసా, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ సిబ్బందితో 2025 జనవరి 1 నుండి జరిగిన కేసుల పూర్వపరాలు పరిశీలించి బాధితులకు జరిగిన న్యాయం, ముద్దాయిల మీద పెట్టిన కేసులు గురించి రాబోయే రోజుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు కేసు మొదటి నుండి చివరి వరకు ప్రతి దశలో మెరుగుపడాల్సిన పరిస్థితి వారికి పోలీసు విభాగం రెవెన్యూ విభాగం నుండి వచ్చే సంక్షేమ పథకాలు ఆర్థిక సాయం, హెల్త్ చికిత్స అన్ని విధానాల గురించి సమీక్ష నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ షీటీమ్ సిబ్బంది మీ సహాయం కోరి వచ్చే మహిళలు, పిల్లల పట్ల గోప్యత పాటించాలని సూచించారు. షీటీమ్స్ మరింత సిబ్బందిని కేటాయించాలని గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించేటప్పుడు ప్రజల రక్షణకు పోలీసులు ఇంకేమైనా చర్యలు తీసుకోవాలా అని అడిగి తెలుసుకోవాలన్నారు. స్కూళ్లకు కాలేజీలకు వెళ్లినప్పుడు పిల్లల మానసిక పరిస్థితి గురించి అంచనా వేసి వారికి అర్థమయ్యే భాషలో మాట్లాడి వారి యొక్క బాగోగులు తెలుసుకోవాలని తెలిపారు. వాట్సాప్ ఫేస్బుక్ ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్ రీల్స్ తదితర సోషల్ మీడియాలను చూడకుండా తల్లిదండ్రులు బాధ్యత వహించాలి. ప్రివెన్షన్ ఈజ్ బెటర్ దెన్ అమ్మాయిల విషయంలో ఏదైనా సంఘటన జరగకముందే సంఘటన జరగకుండా కౌన్సిలింగ్ చేయడం చాలా ముఖ్యమని తెలిపారు. అమ్మాయిల మైండ్ సెట్ మారే విధంగా కౌన్సిలింగ్ నిర్వహించాలని సూచించారు. షీటీమ్ జిల్లా నెంబర్, షీటీమ్ సిబ్బంది నెంబర్లు గ్రామాలలో, కాలేజీలు స్కూల్‌ల వద్ద పిల్లలకు కనబడే విధంగా చిన్న చిన్న బోర్డ్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించకుండా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా దేవాలయాలు, నల్ల చెరువు, తాళ్ల చెరువు, ప్రజా వైద్యశాల పార్క్, రాజీవ్ పార్క్, ఏకో అర్బన్ పార్క్, బస్టాండ్ల వద్ద, పాఠశాలలు, కళాశాలల వద్ద ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరరావు, వనపర్తి సిఐ, కృష్ణయ్య, ఆత్మకూరు సీఐ శివకుమార్, సెల్ బ్రాంచ్ సీఐ, నరేష్, ఏహెచ్‌టియు, ఎస్సై అంజద్, షీటీమ్, ఏహెచ్‌టియు, భరోసా సెంటర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అర్హులకు ఇందిరమ్మ ఇల్లు

**వంగూరు, జూలై 2 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పథకంలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్ళను నిర్మించి పేదోడి గృహకల్ప కోరికను నెరవేరుస్తామని యూత్ కాంగ్రెస్ నాగర్కర్నూలు జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నాయిని జైపాల్ అన్నారు. బుధవారం చారకొండ మండలంలోని తిమ్మయిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులకు ప్రొసిడింగ్‌లను అందించి పనులు ప్రారంభించారు. అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్‌వంశీకృష్ణ నియోజకవర్గ అభివృద్ధికోసం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డితో చర్చించి అచ్చంపేట నియోజకవర్గాన్ని అభివృద్ధిపథంలో నడిపించేందుకు కృషిచేస్తున్నారని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ప్రజలకు ఏసమస్య వచ్చినా తన సమస్యగా భావించి పరిష్కరిస్తూ ప్రజల మన్ననలను పొందుతున్నారని గుర్తు చేశారు. కార్యక్రమంలో చారకొండ మండల మాజీ జడ్పీటీసీ వెంకయ్య గౌడ్, మండల అధ్యక్షులు బాల్‌రామ్ గౌడ్, ప్రభాకర్‌రావు, నాగార్జున, రాజు, కృష్ణయ్య, యాదయ్య, నరసింహారెడ్డి, ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడు గోరేటిశివ, ఎ.రామస్వామి, నాయిని వెంకటయ్య, నాయిని రాములు, తిమ్మయిపల్లి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



భూమి పూజ చేస్తున్న దృశ్యం

## అదుపు తప్పిన స్కూల్ బస్సు

### విద్యార్థులకు తప్పిన పెను ప్రమాదం

**బాలానగర్, జులై 2 ప్రభాతవార్త :** రోడ్డుపై చౌడు మట్టి పోయడం, ఆపై వర్షం కురవడంతో ఓ ప్రైవేటు పాఠశాల బస్సు అదుపు తప్పి రోడ్డు కింది వైపు బురదలో ఇరుక్కుపోయి ఆగిపోయిన సంఘటన బాలానగర్ మండలంలోని పెద్దబాయి తాండ పరిధిలో బుధవారం చోటుచేసుకుంది. స్థానికుల వివరాల మేరకు, జడ్చర్ల మండలంలోని ఎక్వాయిపల్లి గ్రామానికి చెందిన ఆర్‌ఆర్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ పాఠశాల బస్సు బుధవారం ఉదయం తిరుమలగిరి చెందిన విద్యార్థులను పాఠశాలకు తీసుకెళ్తుండగా, గౌతంపల్లి తండా వద్ద అదుపుతప్పి రోడ్డు కిందికి వెళ్లి బురదలోకి దూసుకెళ్లింది. ఘటన సమయంలో బస్సులో దాదాపు 15 మంది విద్యార్థులు ఉన్నట్లు వారు తెలిపారు. ఈ ఘటనలో విద్యార్థులందరూ క్షేమంగా ఉండడంతో పెను ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు. కాంట్రాక్టర్ రోడ్డుపై చౌడు మట్టి వేయడం వల్లనే ఈ ఘటన జరిగినట్లు స్థానికులు తెలిపారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి రోడ్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని కోరారు.



అదుపు తప్పి స్కూల్ బస్సు ఒకపక్క ఒరిగిన దృశ్యం

## పునాదులకే పరిమితమైన పార్కు

**ఉప్పునుంతల, జూలై 2 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉప్పునుంతలలో వైద్య విధాన పరిషత్ పరిధిలో ఉన్న 30 పడకల ఆసుపత్రికి వచ్చిన రోగులకు వైద్యంతో పాటు మానసికంగా వారికి సేవలందించే కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రి ప్రాంగణంలో పార్కు ఏర్పాటు కోసం పునాదులు తీశారు. గత రెండు సంవత్సరాల క్రితం తీసిన పునాదులు నేటికీ పురోగతి లేకపోవడంతో ఆసుపత్రికి వచ్చిన రోగులు వైద్యం పొంది వెళ్తున్నారు. పునాదుల కే పరిమితం కావడంతో పాటు ఆ ప్రాంతంలో విపరీతమైన కంప చెట్లు పెరిగిపోయాయి. వైద్య విధాన పరిషత్ పరిధిలో నడుస్తున్న 30 పడకల ఆసుపత్రి లో వైద్య సిబ్బంది కొరతతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారీ నుంచే సేవలందుతున్నాయి. భవనం నిర్మాణం చేసిన సమయంలో పార్కు నిర్మాణం పూర్తి చేస్తే ఆసుపత్రికి వచ్చే రోగులకు వ్యాయామం చేసుకోవడానికి ఎంతో మేలుండేది. కానీ పునాదులకే పరిమితం కావడంతో ఆ ప్రాంతమంతా కంప చెట్లు పెరిగి విషపురుగుల బెడద అధికంగా ఉన్నాయని ఆ ప్రాంతవాసులు, ఆస్పత్రి సిబ్బంది ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని మండల కేంద్రమైన ఉప్పునుంతల 30 పడకల ఆసుపత్రి ప్రాంగణంలో ఉన్న పార్కు నిర్మాణం పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు, ఆసుపత్రికి వచ్చిపోయే రోగులు ఏకరువు పెట్టుకున్నారు.



ఆస్పత్రి ప్రాంగణంలో నిర్మాణానికి నోచుకోని పార్కు

## గురు పౌర్ణమి సందర్భంగా పేట డిపో నుండి టూర్ ప్యాకేజీతో ప్రత్యేక బస్సులు

### డిపో మేనేజర్ లావణ్య

**నారాయణపేట టౌన్, జూన్ 2 ప్రభాతవార్త :** గురు పౌర్ణమి సందర్భంగా నారాయణపేట డిపో నుండి అరుణాచలం, శిరిడి పుణ్యక్షేత్రాలకు నారాయణ పేట డిపో వారిచే టూర్ ప్యాకేజీ స్పెషల్ సూపర్ లగ్జరీ బస్సులు ఏర్పాటు చేయనున్నట్లు డిపో మేనేజర్ లావణ్య గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నారాయణపేట డిపో నుండి అరుణాచలం ఈ బస్సు నారాయణపేట నుండి తేదీ జూలై 9న సాయంత్రం ఐదు గంటలకు బయలుదేరి జూలై 10వ తేదీన తెల్లవారుజామున కాణిపాకం విఘ్నేశ్వరుని దర్శనానంతరం వెల్లూరు లోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దర్శనం అనంతరం 10వ తేదీ సాయంత్రం 6 గం.లకు అరుణాచలం చేరుకుంటుంది 11వ తేదీన గిరి ప్రదర్శన తర్వాత మధ్యాహ్నం రెండు గంటలకు బయలుదేరి 12వ తేదీన ఉదయం 6 గం.లకు నారాయణపేటకు చేరుకుంటుందన్నారు. చార్జీ ఒక్కొక్కరికి ఒక్కొక్క ప్రయాణికునికి రూ.3800లు ఆలాగే నారాయణపేట నుండి షిరిడికి జూలై 9వ తేదీ ఉదయము 10 గంటలకు బయలుదేరి జూలై 10 వ తేదీన శనిసిగ్నాపూర్ చేరుకొని దర్శన అనంతరం ఉదయం 6 గంటలకు షిరిడి చేరుకుంటుంది. ఆరోజు అక్కడే బసచేసి తిరిగి 11వ తేదీ ఉదయం 6 గంటలకు బయలుదేరి తుల్జాపూర్ చేరుకొని దర్శనం తర్వాత బయలు దేరి 12వ తేదీన ఉదయం నారాయణ పేట చేరుకుంటుంది. చార్జి ఒక్కొక్క ప్రయాణికునికి రూ.3300/గా సంస్థ నిర్ణయించింది. కావున ఈ ప్రాంత భక్తులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. వివరాల కోసం 7382826109 7382828085 7382828153 పోన్ నెంబర్లను సంప్రదించాలన్నారు.

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలకు భూమి పూజ

**ఆత్మకూర్ జూలై 2, ప్రభాతవార్త:** మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలో బుధవారం రోజు ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలకు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మొగిలి గంగాధర్ గౌడ్ మండల పార్టీ అధ్యక్షులు పరమేష్ తదితరులు భూమి పూజ నిర్వహించారు పట్టణంలోని ఐదవ వార్డులో కురుమూర్తి లబ్ధిదారుని ఇంటి వద్ద భూమి పూజ నిర్వహించి పనులను ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి ఇందిరమ్మ ఇంటి నిర్మాణాల లబ్ధిదారులు ప్రభుత్వానిబంధనలకు అనుగుణంగా పూర్తి చేసుకోవాలని తద్వారా బిల్లుల చెల్లింపులో ఎలాంటి ఆలస్యం జరగదని వారు తేల్చి చెప్పారు ఇంటి నిర్మాణాలకు సంబంధించి బిల్లుల విడుదల కోసం పైరవీ కారులను ఆశ్రయించవద్దని ప్రభుత్వాన్ని బంధాల ప్రకారం అధికారులు బిల్లులు చెల్లించేందుకు చర్యలు తీసుకుంటున్నారని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రహమతుల్లా తులసి రాజు యాదవ్ నల్లగొండ శ్రీనివా సులు గణేష్, దామోదర్ గాలి పంపు శ్రీనివాసులు తదితరులతో పాటుగా పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



భూమి పూజ నిర్వహిస్తున్న దృశ్యం

## అపోహలు వద్దు జూరాల దగ్గర బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభిస్తాం

**ఆత్మకూర్ జూలై 2, ప్రభాతవార్త :** ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు కు అనుబంధంగా మరో నూతన బ్రిడ్జి నిర్మాణం చేపట్టేందుకు మొత్తం నియోజకవర్గ శాసనసభ్యులు రాష్ట్ర పాడి పశుసంవర్ధక శాఖ మంత్రివర్యులు వాకిడి శ్రీహరి మంజూరు చేయించారని అందుకు తగ్గట్టుగానే ఆత్మకూరు మండలంలోని జూరాల గ్రామం దగ్గరే బ్రిడ్జి నిర్మాణ పనులను ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేష్ మాజీ మండల అధ్యక్షులు రహమతుల్లా మక్తల్ నియోజకవర్గం మాజీ అధ్యక్షులు తులసిరాజు యాదవ్ ఆత్మకూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు తదితరులు వెల్లడించారు ఈ మేరకు బుధవారం రోజు ఆత్మకూరులోని ప్రభుత్వ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గతవారం రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టును సందర్శించి రాకపోకల నిమిత్తం జూరాల ప్రాజెక్టుకు అదనంగా మరో కొత్త బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని ఇచ్చిన హామీని తక్షణమే అమలు చేసే కార్యక్రమంలో భాగంగా అదనపు బ్రిడ్జి నిర్మాణం కోసం 122 కోట్ల నిధులను విడుదల చేయించడం జరిగిందని వారు తెలిపారు కొంతమంది కావాలని జూరాల గ్రామం దగ్గర కాకుండా బ్రిడ్జి నిర్మాణాన్ని ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు అంటూ ప్రజల్లో అపోహలు సృష్టిస్తున్నారని ప్రతిపక్ష నాయకులు చేస్తున్న అపోహలను ప్రజలు నమ్మవద్దని జూరాల గ్రామం దగ్గరే బ్రిడ్జి నిర్మాణ పనులు కొనసాగించేందుకు త్వరలోనే రాష్ట్ర పాడి పశుసంవర్ధక శాఖ మంత్రివర్యులు మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు వాకిలి శ్రీహరి చేతుల మీదుగా పనులను ప్రారంభించినట్లుగా వారు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దామోదర్ అశోక్ గాలి పంపు శ్రీనివాసులు శివకుమార్ సాయి వెంకట రాఘవేంద్ర తదితరులతో పాటుగా పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

## తప్పుడు ప్రచారాలు మానుకోవాలి బిజెపి నేతల వెల్లడి

**ఆత్మకూర్ జూలై 2, ప్రభాతవార్త:** మక్తల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు బిజెపినాయకులు అడ్డుపడుతున్నారంటూ కాంగ్రెస్ నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని మానుకోవాలని లేనిపక్షంలో ప్రజలే తగిన విధంగా బుద్ధి చెబుతారని ఆత్మకూరు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బిజెపి జిల్లాకార్యవర్గ సభ్యులు అశ్వినికుమార్ వెల్లడించారు. ఈ మేరకు బుధవారం ఆత్మకూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు కు అనుబంధంగా అదనపు అభివృద్ధి నిర్మాణాన్ని మండలంలోని జూరాల గ్రామం వద్దని ఏర్పాటుచేయాలని లేనిపక్షంలో బిజెపి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలకు పూనుకుంటామని ఆయన హెచ్చరించారు నియోజకవర్గ శాసనసభ్యులు రాష్ట్రమంత్రి వాకిటి శ్రీహరి అదనపు ప్రతి నిర్మాణానికి నిధులను విడుదల చేయించినప్పటికీ మండలంలోని జూరాల గ్రామం వద్ద కాకుండా ఇతర ప్రాంతానికి తరలించడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు అంతేకాకుండా గత శాసనసభ ఎన్నికల సమయంలో ఆత్మకూర్ పట్టణాన్ని రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయిస్తామని ఆత్మకూరులోని పరమేశ్వర స్వామి చెరువు కట్టను మినీ ట్యాంక్ బండ్ల ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టేందుకు రాష్ట్ర మంత్రి చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా బిజెపి పార్టీపై కాంగ్రెస్ నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని ఈ విషయంపై ఎంతవరకైనా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించేందుకు వెనుకాడబోమని వారు హెచ్చరించారు నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా ఆత్మకూరు మండలం మూడు ముక్కలుగా ఏర్పాటు కావడంతో తీరని అన్యాయం జరిగిందని తద్వారా ఆత్మకూరు పట్టణాన్ని రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయడమే ఏకైక లక్ష్యంతో గత కొన్ని సంవత్సరాలుగా బిజెపి ఆధ్వర్యంలో నిరంతర పోరాటాలు కొనసాగిస్తున్నామని ఈ విషయాన్ని గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని బిజెపి నేతలు విజ్ఞప్తి చేశారు విలేకరుల సమావేశంలో బిజెపి నాయకులు మండల సూరి బాలకృష్ణ మండల పార్టీ అధ్యక్షులు అశోక్ భూపాల్ యాదవ్ బిజెపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూరులో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి ఫ్లోర్ లీడర్ అశ్విని కుమార్

## మూతపడిన పాఠశాలల పునః ప్రారంభం

**ఉప్పునుంతల, జూలై 2 ప్రభాతవార్త :** మండల పరిధిలోని వెల్టూరు తండాలో మూతపడిన ప్రాథమిక పాఠశాలలను తిరిగి పున ప్రారంభించినట్లు మండల విద్యాధికారి చంద్రశేఖర్ తెలిపారు. బుధవారం మండల విద్యాధికారి చంద్రశేఖర్ సీఆర్పీ శ్రీను పలు పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు వెల్టూర్ తండా, ఈరట్వాని పల్లి, వెల్టూర్ గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను పరిశీలించారు. విద్యార్థుల విద్యా ప్రగతిని, వారి సామర్థ్యాలను మదింపు చేయడమే కాకుండా, మధ్యాహ్న భోజన పథకం అమలును సమీక్షించారు. ఉపాధ్యాయుల బోధనా నైపుణ్యాలను పరీక్షించారు. ప్రతి పాఠశాలలో విద్యా ప్రమాణాల మెరుగుదల కోసం అవసరమైన మార్గదర్శకాలు అందించారు. అదేవిధంగా, గత విద్యా సంవత్సరం ముగింపు నాటికి మూతపడ్డ వెల్టూర్ తండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఈ విద్యా సంవత్సరంలో తిరిగి ప్రారంభించారు. ప్రస్తుతం ఆ పాఠశాలలో నలుగు రు విద్యార్థులు విద్యను కొనసాగిస్తున్నారు. విద్యార్థుల సంఖ్య తగ్గినప్పటికీ, గ్రామస్థుల కృషితో పాఠశాల ప్రారంభించడం ప్రత్యేకంగా గుర్తించదగిన అంశమని అధికారులు తెలిపారు. ఈ సందర్భనతో గ్రామస్థులకు, పాఠశాల యాజమాన్యానికి కొత్త ఉత్సాహం వచ్చింది. విద్యాభివృద్ధి దిశగా మరింత చురుకైన చర్యలు తీసుకుంటామని మండల విద్యాధికారి హామీ ఇచ్చారు. అదేవిధంగా మండలంలోని వెల్టూర్ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. మండల విద్యాధికారి చంద్రశేఖర్‌తో పాటు పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



వెల్టూరులో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఉపాధ్యాయులు

## జులై 9 నిర్వహించే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి

### సీఐటీయూ జిల్లా నాయకులు బండపల్లి శివరాములు

**వంగూరు, జూలై 2 ప్రభాతవార్త:** జులై 9న కేంద్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్ల ఆధ్వర్యంలో నిర్వహించే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా నాయకులు బండపల్లి శివరాములు కార్మికులకు విజ్ఞప్తి చేశారు. బుధవారం వంగూరు మండల కేంద్రంలోని మండల అభివృద్ధి అధికారి బ్రహ్మచారికి గ్రామ పంచాయతీ కార్మికులతో కలిసి సమ్మె నోటీసును అందించారు. ఈ సందర్భంగా శివరాములు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 11 సంవత్సరాలుగా అధికారంలో ఉన్న కార్మికుల సమస్యలను పట్టించుకోవడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. 29 కార్మిక చట్టాలను మార్చి 4 కోడ్లుగా విభజించి కార్మిక హక్కులను కాలరాస్తుందని ఆవేద న వ్యక్తం చేశారు. కార్మికులకు, రైతులకు, ఉద్యోగులకు, కూలీలకు, ప్రజలకు వ్యతిరేకంగా పరిపాలన కొనసాగిస్తుందని విమర్శించారు. ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న బిజెపి ప్రభుత్వ కళ్ళు తెరిపించడానికే సార్వత్రిక సమ్మెను చేపట్టడం జరిగిందని అన్నారు. స్కీం వర్కర్లకు కనీస వేతనాలు రూ.26 వేలు, ఉద్యోగ భద్రత పిఎఫ్ ఎస్ఐ ప్రమాద బీమా తదితర సౌకర్యాలు కల్పించాలని, పెండింగ్‌లో ఉన్న గ్రామపంచాయతీ వర్కర్ల వేతనాలు వెంటనే చెల్లించాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని, అధిక ధరలను తగ్గించాలని వ్యవసాయ కూలీలకు 200 రోజులు పని దినాలు కల్పించి రోజుకు రూ.600లు ఇవ్వాలని రైతులకు సబ్సిడీపై విత్తనాలు ఎరువులు అందజేసి కల్తీ విత్తనాలు పురుగు మందులను అరికట్టాలని ఆయన డిమాండ్ చేశారు. జులై 9 నిర్వహించే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు, రైతులు, కూలీలు, ఉద్యోగులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ వంగూరు మండల ఉపాధ్యక్షులు పి.వెంకటయ్య, సహాయ కార్యదర్శి రామస్వామి, బాలనారాయణ, కృష్ణయ్య, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.



సమ్మె నోటీసును అందజేస్తున్న దృశ్యం

## మత్స్యకారులకు చేప పిల్లలకు బదులు నగదు అమలు చేయాలి

**వీపనగండ్ల .జూన్ 2 ప్రభాతవార్త :** మత్స్యకారులకు సేవ పిల్లలకు బదులుగా నగదు బదిలీ అమలు చేయాలని మచ్చ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు మిద్దె శ్రీనివాసులు మరియు వీపనగండ్ల మత్స్యశాఖ సొసైటీ అధ్యక్షుడు సంగం వెంకటస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి గౌరవ ఎనుముల రేవంత్ రెడ్డి కి వీపనగండ్ల గ్రామ మత్స్య పారిశ్రామిక సహకార సంగం గ్రామ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో లేఖలు రాయడం జరిగింది ఈ సందర్భంగా వారు బుధవారం నాడు, మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత సంవత్సరము మత్స్యకారులకు చెరువులు కుంటలలో చేప పిల్లలు వదలటం అరకొరకనే జరిగాయి.చేపల పిల్లల ఉత్పత్తిని ఇతర కాంట్రాక్టర్లకు టెండర్ ద్వారా ఇవ్వడం వలన నాణ్యమైన చేప పిల్లలు కాకుండా నాసిరకమైన చేప పిల్లలు ఇవ్వడం మూలంగా మత్స్య సొసైటీలు లక్షలాది రూపాయలు నష్టపోవడం జరిగింది.కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ప్రతి మత్స్య సొసైటీకి చేప పిల్లల బదులుగా నగదు బదిలీ చేయాలని అప్పుడే ఆ మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల వారు నాణ్యమైన తమ అవసరాలకు అనుగుణంగా సీజన్ అనుకూల సమయంలో చేప పిల్లల తెచ్చుకొని చెరువుల కుంటలలో వదులుకుంటారు.కాబట్టి ప్రభుత్వం వెంటనే ప్రతి మత్స్య సొసైటీకి ఐదు లక్షల రూపాయల కు తక్కువ కాకుండా ఇవ్వాలని కోరుతున్నాము.రాష్ట్ర ముఖ్యమంత్రి కి లేఖలు పంపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు వీపనగండ్ల గ్రామ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు నక్క వెంకటస్వామి మరియు మాజీ అధ్యక్షులు సిహెచ్ వెంకటయ్య, లక్ష్మయ్య, విష్ణు ,ఈశ్వర్ ,భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



పోస్టు మాస్టర్ కు లేఖలు అందజేస్తున్న మత్స్యశాఖ నాయకులు

## మండలం నూతన ఏపీవోగా జి.అనిల్ కుమార్

**వడ్డేపల్లి, జూలై 2 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండలం నూతన ఏపీఓ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఏపీవోగా) జి అనిల్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. టెక్నికల్ అసిస్టెంట్ హుస్సేన్ మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ప్రజలకు అవసరమైన ఉపాధిని కల్పించేందుకు ఎల్లప్పుడూ కృషి చేస్తామని చెప్పారు. ఇక్కడ పనిచేస్తున్న సునీల్ కుమార్ బదిలీపై వెళ్తున్న సందర్భంగా వడ్డేపల్లి మండలం ఏపీవో ఆఫీస్‌లో ఘనంగా సత్కరించడం జరిగింది కొత్తగా జాయిన్ అయిన ఏపీఓను అలాగే టెక్నికల్ అసిస్టెంట్ ను కూడా తోటి ఉద్యోగులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ రెడ్డి, కంప్యూటర్ ఆపరేటర్ రాఘవేంద్రారెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్ మహేశ్వర్ రెడ్డి, పంచాయతీ సెక్రెటరీ మహేష్, టెక్నికల్ అసిస్టెంట్ భాస్కర్, సహచర ఉద్యోగులు కొంకల లక్ష్మీనారాయణ, జులకల్ వి.రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు

**మానవపాడు, జులై 2 ప్రభాతవార్త :** అర్హులైన నిరుపేదలందరికీ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తుందని కాంగ్రెస్ నాయకులు బెక్కేసుల శ్రీకాంత్ అన్నారు. ఉండవల్లి మండలం పుల్లూరు గ్రామంలో ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ ఆదేశాల మేరకు బుధవారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి వారు భూమి పూజచేశారు. ఈకార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రెటరీ ధనుంజయరెడ్డి, నాయకులు రామాంజనేయులు, చాంద్‌పాషా మహేష్, బోయ వెంకటేశ్వర్లు, మధు, ఎర్రన్న తదితరులు పాల్గొన్నారు.

## రెండు నెలలపాటు చేపల వేట నిషేధించిన మత్స్యశాఖ

**నారాయణపేట ప్రతినిధి, జులై 2 ప్రభాతవార్త:** జూరాల జలాశయాలు చేపల వేట చేసే వివిధ గ్రామాల మత్స్యకారులు లైసెన్సుదారులకు రెండు నెలలపాటు చేపల వేట నిషేధించినట్లు జిల్లా మత్స్యశాఖ అధికారి సయ్యద్ అతీక్ ఉర్ రెహమాన్ బుదవారం రోజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రెండు నెలల సమయంలో చేపలు తమ సంతతిని పెంచుకునే నిమిత్తం ప్రత్యుత్పత్తి చేస్తాయన్నారు. దీనిని ఎవరైనా ఉల్లంఘిస్తే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## దివ్యాంగులకు సహాయ ఉపకరణములు దరఖాస్తుల పొడిగింపు

**నారాయణపేటప్రతినిధి, జూలై1 ప్రభాతవార్త:** జిల్లాలోని దివ్యాంగులకు, సహాయ ఉపకరణములు అందించుటకు హెచ్‌టిటిపిఎస్//టిఎస్‌ఒబిఎంఎంఎస్.సిజిజి.జిఒవి.ఇన్ వెబ్‌సైట్ నందు దరఖాస్తు చేసుకున్న అన్ని పత్రములతో ప్రభుత్వ ఆదేశానుసారము దరఖాస్తుల స్వీకరణ చివరి ఈ నెల 5 తారీఖు వరకు పొడగించడమైనది. అర్హులైన దివ్యాంగులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకొనగలరని తెలియజేస్తూ ఇతర వివరాలకై జిల్లా సంక్షేమ అధికారి, మహిళ, శిశుదివ్యాంగులు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ అధికారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ధృవీకరణ పత్రాలు కార్యాలయ పనివేళలో నేరుగా గాని లేదా టోల్ ఫ్రీ నం . 155326 నంబరు ద్వారా గానీ సంప్రదిం చగలరని కోరారు.

## ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి భూమి పూజ

**నారాయణపేట టౌన్, జులై 2 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఇండ్లు లేని నిరుపేదలకు మందులు చేసిన రూ. 5 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం బుధవారం నారాయణపేట పట్టణంలోని బీసీ కాలనీలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, సంబంధిత అధికారిచే ముగ్గు వేయించి భూమి పూజ చేపట్టి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఇండ్లు లేని లబ్ధిదారులను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగింది. ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు త్వరిత గతిన ఇండ్లను నిర్మించుకోవాలని సూచించారు. నిర్మాణాన్ని బట్టి లబ్ధిదారులకు మూడు విడతల్లో బిల్లు అందజేయడం జరుగుతుందన్నారు. ఇల్లు మంజూరు చేయడం పట్ల ఎమ్మెల్యే పర్ణికరెడ్డికి, నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా, పట్టణ నాయకులు తదితరులు ఉన్నారు.



భూమిపూజ చేస్తున్న దృశ్యం

## ఎస్టియు నూతన కార్యవర్గం ఎన్నిక




సభ్యత్వాన్ని అందజేస్తున్న ఎస్టియు నాయకులు

**ఉప్పునుంతల, జూలై 2 ప్రభాతవార్త :** ఎస్టియు నూతన కార్యవర్గాన్ని బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త శ్రీధర్ రావు ఆధ్వర్యంలోని పదర మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాల, ప్రభుత్వ, గిరిజన సంక్షేమ, ఆశ్రమ పాఠశాలలోని ఉపాధ్యాయులు, విద్యార్థుల సమస్యలు తెలుసుకుని సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. పదర ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడిగా శ్రీమతి యాదమ్మ, ప్రధాన కార్యదర్శిగా కిషన్ నాయక్, ఉపాధ్యక్షులుగా వెంకట్ నారాయణ, మల్లేష్, సంయుక్త కార్యదర్శిగా ఉమాదేవి, మహిళా కార్యదర్శులుగా స్వరూప, నారాయణమ్మ, కమల, ఆర్థిక కార్యదర్శిగా సుధాకర్, సభ్యులుగా చందు, శాంతి, దివ్య భవాని, బాలగోపాల్, లక్ష్మిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర పరిశీలకులు వడ్డే హనుమంతు రెడ్డి, పోకల సతీష్, లక్ష్మారావులు తెలిపారు.

## కార్మికుల క్షేమమే మా ముఖ్య ఉద్దేశం : రాష్ట్ర అధ్యక్షుడు కాచం సత్యనారాయణ

**పెబ్బేరు, జులై 2 ప్రభాతవార్త :** వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలో తెలంగాణ కార్మిక సంఘాల సమాఖ్య 2వ మహాసభ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమం మొదటగా వ్యవసాయ మార్కెట్ యార్డ్ నుంచి కార్మికులతో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో రెండవ మహాసభ ప్రారంభమైనది. ఈ కార్యక్రమంలో టీఎఫ్‌టియు రాష్ట్రనాయకులు మాట్లాడుతూ టీఎఫ్‌టియు అనే సంస్థ ఏ పార్టీకి సంబంధించింది కాదని, రాజకీయ పార్టీలకు అతీతంగా కార్మిక వర్గం శ్రేయస్సు కోసం లక్ష్యంగా పనిచేస్తున్న సంస్థ అని వారు తెలియజేశారు. అలాగే తెలంగాణ ఉద్యమంలో పురుడు పోసుకున్ని, కార్మికులకు భరోసాగా ఉంటూ ప్రభుత్వం నుంచి కార్మికులకు రావాల్సిన సంక్షేమ పథకాలు అమలుపై, హమాలి బిల్డింగ్, ప్రైవేటు ట్రాన్స్‌పోర్ట్, తదితర సంఘటిత కార్మికులకు చట్టాలు కోసం, స్కూల్ స్వీపర్లుకు కనీస వేతనంలేక, రెగ్యులరైజ్ లేక, ఉద్యోగ భద్రత లేక, రెక్కలు తప్పా ఆస్తులు లేని సకల కార్మికుల జీవితాలలో కన్నీళ్లతో జీవితం సాగుతుంది. కేంద్ర ప్రభుత్వం కార్మికచట్టాలను రద్దుచేసి, 8గంటల పనిదినం, కార్మిక షెడ్యూల్స్ అన్ని రద్దుచేసి, కార్మిక శాఖను నిర్వీర్యం చేసిందని, అలాగే అంతర్రాష్ట్ర వలస కార్మికుల చట్టం జాడ లేకుండా చేసిందని భారతీయ ప్రభుత్వంపై మండిపడ్డారు. కరోనా కాలంలో వలస కార్మికులకు నడిరోడ్డుపై నిలబెట్టారు తప్ప కవితలు వ్యాసాలకు సోషల్ మీడియాలో సానుభూతి తెలిపారు తప్ప మౌలికంగా శ్రామికుల జీవితాలలో వెలుగు నింప లేక పోయారు మన దేశ, రాష్ట్ర ప్రభుత్వాలు స్వతంత్ర ఉద్యమం నుండి నీటి వరకు ఆర్థిక రాజకీయ పోరాటాలలో కార్మిక వర్గం కీలక భూమిని పోషించిందని తెలియజేశారు. ఒకప్పుడు కార్మికుల్లో పనిచేస్తున్న వారు కులాలుగా శ్రామికులు విభజించబడ్డారు. ఇప్పుడు మతాలుగా విభజించబడుతున్నారని వారు ప్రభుత్వాలపై మండిపడ్డారు. ఇప్పటికైనా మా కార్మిక బిడ్డలపై ప్రభుత్వాలు చొరవ తీసుకొని కార్మిక చట్టాలను ఏర్పాటు చేయాలని రాష్ట్ర నాయకులు తెలియజేశారు. ఇక్కడికి ఇంత పెద్ద ఎత్తున తరలివచ్చిన కార్మికులకు మేము ఎప్పుడు అండదండగా ఉంటామని టిఎఫ్‌టియు రాష్ట్ర నాయకులు, సభాధ్యక్షులు కావలి గోవింద నాయుడు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఎఫ్‌టియు రాష్ట్ర అధ్యక్షులు కాచం సత్యనారాయణ, టిఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ఖలీల్, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు విజయ్ కుమార్, జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, సభ అధ్యక్షులు గోవిందు, పెబ్బేరు అమాలి సంఘం సభ్యులు, ఇతర కార్మిక సంఘాలు, తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు

## ఎమర్జెన్సీతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన కాంగ్రెస్

**నారాయణపేట టౌన్, జులై 2 ప్రభాతవార్త:** నాటి ఇందిరా గాంధీ ప్రభుత్వం 1975లో ఎమర్జెన్సీ విధించి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందనీ బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగురావు నామాజీ అన్నారు. బుధవారం రాష్ట్ర మహిళా మోర్చా ఆధ్వర్యంలో ఎమర్జెన్సీకి 50ఏళ్ల సందర్భంగా హైద్రాబాద్‌లో మాక్ పార్లమెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావుతో కలిసి నాగురావు నామాజీ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఎమర్జెన్సీలో నాగురావు నామాజీ జైలుకు వెళ్లడం పట్ల ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నాగురావు నామాజీ మాట్లాడుతూ అధికార దాహంతో కోర్టు తీర్పును దిక్కరించి ఇందిరా గాంధీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి ఎమర్జెన్సీ విధించి ప్రతిపక్షాలను ప్రజలను అనేక ఇబ్బందులకు గురి చేశారని అన్నారు. నాడు నానమ్మ రాజ్యాంగానికి తూట్లు పొడిచిందనీ అనేక సార్లు వారికి అనుగుణంగా రాజ్యాంగాన్ని మార్చారని అన్నారు.నేడు మనవడు రాహుల్ గాంధీ రాజ్యాంగాన్ని పట్టుకుని తిరుగుతూ రాజ్యాంగాన్ని పరిరక్షిస్తానని అనడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. ఎమర్జెన్సీ చీకటి రోజులను కాంగ్రెస్ ఉన్నన్నాల్లు ప్రజలు గుర్తు పెట్టుకుంటారని అన్నారు.

## పదవి విరమణ పొందిన మన్యంకు ఘన సన్మానం

**పెబ్బేరు, జులై2 ప్రభాతవార్త :** పెబ్బేరు మండలం తిప్పాయిపల్లి గ్రామానికి చెందిన తలారి మన్యం ఆర్టీసి సంస్థలో టికెట్ టెస్టింగ్ ఇన్స్‌పెక్టర్‌గా విధులు నిర్వహించి పదవి విరమణ పొందిన తలారి మన్యం కండక్టర్‌గా ప్రస్థానం ప్రారంభించి అసిస్టెంట్ డిపో క్లర్క్, కంట్రోలర్, అనేక పదవులు చేపట్టి పదవి విరమణ పొందారు. ఈ సందర్భంగా తిప్పాయిపల్లి గ్రామానికి చెందిన గ్రామస్తులు, ఆర్టీసీ సహ ఉద్యోగులు, గ్రామ పెద్దలు, యువకులు ఘనంగా సన్మానించారు. ఆయన జీవితం ఆరోగ్యంగా శాంతియుతంగా సాగాలని ప్రజాసేవలో కొనసాగాలని గ్రామ పెద్దలు దీవించారు ఈ కార్యక్రమంలో యువకులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పండ్లు, కార్మికులకు దుస్తులు పంపిణీ

**రాజాపూర్, జులై 2 ప్రభాతవార్త:** తన జన్మదిన మహోత్సవాన్ని పురస్కరించుకొని రాజాపూర్ మండల కేంద్రానికి చెందిన బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ ఆదిత్య బుధవారం రాజాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. అలాగే రాజాపూర్ గ్రామ పంచాయతీ కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆదిత్య మాట్లాడుతూ తన జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ప్రతి ఏడాది ఏదో ఒక సేవా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామ పంచాయతీలో పారిశుద్ధ్య కార్మికుల సేవలు మరువలేనివని వారికి తనకు తోచిన సహాయంగా దుస్తులు పంపిణీ చేశానని, ప్రతి ఏడాది జన్మదిన వేడుకలను పురస్కరించుకొని వారికి దుస్తులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ జన్మదిన వేడుకల్లో ఆయా పాఠశాలలకు చెందిన విద్యార్థులు, ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శి జైపాల్, బీజేపీ మండల అధ్యక్షులు కాటెపాగ ఆనంద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోవర్ధన్ రెడ్డి, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మద్దిగట్ల బీటి రోడ్డుకు ఎమ్మెల్యే జీఎంఆర్‌చే శంకుస్థాపన

**భూత్పూర్,జులై 2,ప్రభాతవార్త :** భూత్పూర్ మండలంలోని మద్దిగట్ల స్టేజి నుంచి మద్దిగట్ల గ్రామం వరకు నిర్మించనున్న బీటీ రోడ్డుకు భూమి పూజ చేసి బుధవారం సాయంత్రం దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్) శంకుస్థాపన చేశారు.

**పెద్దమ్మతల్లి,శంకరిదేవీల ప్రత్యేక పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే:** మద్దిగట్ల గ్రామంలో వెలసిన శ్రీశ్రీశ్రీ పెద్దమ్మతల్లి,శంకరిదేవీలకు ఆషాడమాసం సందర్భంగా బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించగా, ఈ ప్రత్యేక పూజా కార్యక్రమానికి ఎమ్మెల్యే గవినోళ్ల మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్) ముఖ్యఅతిథిగా హాజరై దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి,మాజీ ఎంపిపి కదిరే శేఖర్‌రెడ్డితో పాటు నాయకులు నర్సింహ్మారెడ్డి,దెండి లక్ష్మికాంత్‌రెడ్డి,రవీందర్‌రెడ్డి,తమన్నగౌడ్,రాంరెడ్డి,వడ్డె శ్రీనివాసులు,వెంకటేష్, మాసగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్‌కి వెళ్ళుటకు తాత్కాలిక దారి ఏర్పాటు

**పెబ్బేరు, జులై 2 ప్రభాతవార్త :** పెబ్బేరు పట్టణంలోని మోడల్ స్కూల్ కాంపౌండ్‌లో వర్షాకాలంలో నీరు ఆగి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు స్కూల్ లోకి వెళ్ళుటకు ఆటంకం కలుగుతుందని, గతంలోని సిబ్బంది,ప్రస్తుత సిబ్బంది పలుమార్లు రాజకీయ నాయకులకు చెప్పిన ఫలితం లేకపోవడం వల్ల నిన్న పాఠశాల దగ్గరకు వచ్చిన రామాపురం బిఆర్ఎస్ నాయకులు మండ్ల గోకారి, ఎం.కె మూర్తి దగ్గర ప్రిన్సిపాల్ నరేష్ కుమార్ పాఠశాల పక్కనుండి తాత్కాలిక దారి ఏర్పాటుకు సహకరించండి అని అడగ్గా, వారు స్పందించి బుధవారం దారిని ట్రాక్టర్‌తో శుభ్రం చేసి, రోడ్డు మరమ్మత్తులు చేయడం జరిగింది. అడిగిన వెంటనే సహకారం అందించిన మండ్ల గోకారి, మండ్ల మూర్తికి, ప్రిన్సిపాల్ నరేష్ కుమార్, వారి ఉపాధ్యాయ సిబ్బంది ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వేణుగోపాల్, గంగాధర్, మంజునాథ్, రామాపురం గ్రామ యువకులు పుట్ట నాగరాజు, శశింద్ర, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈఓ

**దేవరకద్ర,జులై 2 ప్రభాతవార్త:** విద్యాహక్కు చట్టం 2009 ప్రకారం 30 మంది విద్యార్థులకు ఒక టీచర్ ఉండాలి. కానీ మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండల కేంద్రంలోని ఎయిడెడ్ పాఠశాల అయిన భారతీయ విద్యనికేతన్‌లో నలుగురు విద్యార్థులు, ముగ్గురు టీచర్లు ఉన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఎంపీడీవో శ్రీనివాసరావు,ఎంఈఓ బలరాం ఆకస్మికంగా తనిఖీ చేశారు. నలుగురు విద్యార్థులకు,ముగ్గురు ఉపాధ్యాయులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. విద్యా హక్కు చట్టానికి అనుగుణంగా విద్యార్థుల సంఖ్య లేనందున నలుగురు విద్యార్థులను పక్కన ఉన్న పాఠశాలకు షిఫ్ట్ చేయాలని, పైఅధికారులకు నివేదిక పంపించామని ఎంఈవో బలరాం తెలియజేశారు.

## క్రీడా పాఠశాలకు మక్తల్ విద్యార్థుల ఎంపిక

**మక్తల్ టౌన్, జులై 2 ప్రభాతవార్త:** క్రీడా పాఠశాలకు రాష్ట్రస్థాయిలో ఎంపికైన విద్యార్థులను జిల్లా స్కేటింగ్ కార్యదర్శి బి.గోపాలం విద్యార్థులను అభినందించారు. జిల్లాస్థాయిలో జరిన క్రీడాంశాలలో దాదాపు మక్తల్ నుండి విద్యార్థులను శిక్షణ పొంది 7 మంది విద్యార్థులకు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. విద్యార్థులకు శిక్షణ ఇచ్చి ఇంకా రాష్ట్రస్థాయిలో కూడా విజయం సాధించాలని ప్రోత్సాహిస్తూ వారికి శిక్షణను ప్రతిరోజు ప్రభుత్వ కళాశాల మైదానంలో ఉచితంగా శిక్షణనిస్తూ విద్యార్థులను చైతన్య పరుస్తున్నారు. రాష్ట్రస్థాయికి ఈనెల 5న క్రీడాంశాలలో పాల్గొననున్నారు.సావిత్రమ్మ కర్ని, వెన్నెల మక్తల్, వర్షిత్ కుమార్ భైరంపల్లి,హర్షవర్ధన్, నితీష్ చిట్యాల, ఈశ్వర్, మక్తల్ శ్రీనిధి విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు అమ్రేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అర్జీల పరిష్కారంలో అలసత్వం వద్దు

మొదటి పేజీ తరువాయి భాగం..

చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. పెండింగ్ దరఖాస్తులు ఆయా శాఖల అధికారులు వెంటనే పరిష్కారం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారిణి జరీనా బేగం గతంలో వచ్చిన ఫిర్యాదులపై సమగ్రంగా నివేదికను వివరించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమాచార,సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు రెండు వైపులా బస్ షెల్టర్ నిర్మించాలని, స్థానిక పద్మావతీ కాలనీ ఉన్న రిజిస్ట్రేషన్ కార్యాలయం ఇరుకుగా ఉందని, అక్కడి నుండి మార్చాలని సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షుడు జగపతిరావు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, డిఆర్డీవో నర్సింహులు, అర్బన్ తహశీల్దార్ ఘన్సీరాం, ఆర్టీసీ డిఎం సుజాత, సీనియర్ సిటిజన్ ఫోరం ఉపాధ్యక్షుడు రాజసింహుడు, ప్రధాన కార్యదర్శి నస్కంటి నాగభూషణం,బాలయ్య, మనోహర్ రావు, కోటేశ్వర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పప్పు దినుసుల పంటలు అధికంగా సాగు చేయాలి

మొదటి పేజీ తరువాయి భాగం..

ఏడిలు, మండల వ్యవసాయ అధికారులు, ఏఈఓలతో ఏర్పాటు చేసిన సమావేశంలో జాతీయ ఆహార భద్రత పథకం సహకారంతో అందించిన కంది పంట విత్తనాల మినికిట్స్ ను రైతులకు జిల్లా కలెక్టర్ ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బి.వెంకటేష్ మాట్లాడుతూ పప్పు దినుసుల పంటలు అధికంగా సాగుచేయాలని, విస్తీర్ణం పెంచుట వలన గిట్టుబాటు ధర లభిస్తుందని అన్నారు. ప్రతి రైతు మార్కెట్లో పంటలు విక్రయించి అధిక లాభాలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు, మండల వ్యవసాయ అధికారులు, ఎన్ఎఫ్ఎస్ఎం,డిసి ఏఈఓ లు పాల్గొన్నారు.

## ఇంఛార్జ్ ప్రిన్సిపాల్ వ్యవహార శైలి మార్చుకోవాలి

◆ ఎంపీడీవో శ్రీనివాసరావు



భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంపిడిఓ

**దేవరకద్ర, జులై 2 ప్రభాతవార్త:** దేవరకద్ర మండల కేంద్రంలోని మైనార్టీ గురుకుల పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ వ్యహార శైలి పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై పలు దినపత్రికల్లో వార్తలు రావడం జరిగింది.ఈ సందర్భంగా బుధవారం స్థానిక ఎంపీడీవో శ్రీనివాసరావు, యంఈఓ బలరాం తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలకు సంబంధించిన విద్యార్థుల హాజరు రిజిస్టర్ తనిఖీ చేశారు. అదే విధంగా విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం ఎంపీడీవో శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడుతూ ఇన్చార్జి ప్రిన్సిపల్‌పై కొన్ని ఆరోపణలు రావడం జరిగింది.ఇన్చార్జి ప్రిన్సిపల్ వ్యవహార శైలి మార్చు కోవాలని లేనిచో చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థులకు భోజనం విషయంలో సిబ్బంది నాణ్యత పాటించడం లేదని ఎంపీడీవో శ్రీనివాసరావు పాఠశాల సిబ్బందిపై అసంతృప్తి వ్యక్తం చేశారు.

# ఆయిల్ పామ్ సాగులో జిల్లా ఆదర్శంగా నిలవాలి

- ◆ రైతులకు స్థిర ఆదాయాన్ని ఇచ్చే ఆయిల్ పామ్ పంట
- ◆ ఆయిల్ పామ్ సాగుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహం
- ◆ నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్
- ◆ మాదారం గ్రామం నుండి రైతు పొలానికి ట్రాక్టర్‌పై వచ్చిన జిల్లా కలెక్టరు, అధికారులు



ఆయిల్ పామ్ మొక్కలకు నీరు పోస్తున్న కలెక్టర్ బాదావత్ సంతోష్

**ఊర్కొండ, జూలై 2 ప్రభాతవార్త:** ఆయిల్ పామ్ సాగుపై రైతుల దృష్టి సారించాలని, ఆయిల్ పామ్ సాగులో నాగర్‌కర్నూల్ జిల్లా ఆదర్శంగా నిలవాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. బుధవారం ఊర్కొండ మండలం మాదారం గ్రామంలో జిల్లా ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో రైతు శ్రీకాంత్‌కు చెందిన 10 ఎకరాల పొలంలో 500ల మొక్కల ఆయిల్ పామ్ ప్లాంటేషన్ కార్యక్రమానికి నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ హాజరయ్యారు. మాదారం గ్రామం నుండి శ్రీకాంత్ పొలానికి ట్రాక్టర్‌లో ప్రయాణించి రైతు పొలానికి చేరుకున్నారు. తన 10 ఎకరాల పొలంలో 500 మొక్కలతో ఆయిల్ ఫామ్ వ్యవసాయ సాగుకు శ్రీకారం చుట్టిన సందర్భంగా రైతును జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ప్రత్యేకంగా అభినందించారు. మాదారం గ్రామంలో మరో రైతు కృష్ణారెడ్డి ఆయిల్ ఫామ్ మొదటి క్రాప్ కట్టింగ్, అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి రైతు పొలంలో ఆయిల్ ఫామ్ మొక్కలను నాటారు.ఈ సందర్భంగా రైతులకు అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ జిల్లా ఆయిల్ పామ్ తోటల సాగుకు అనుకూలంగా ఉన్నట్లు ఆయిల్ పామ్ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు కూడా దిగుబడి బాగుంటుందని, గతంలోనే జిల్లాను సందర్శించి ధ్రువీకరించారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ సాగుకు ప్రోత్సాహం ఇస్తూ, ఆయిల్ పామ్ పంటను పెంచే దిశగా రైతులకు అవసరమైన సాయాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం రైతు పొలంలో నాటిన ఆయిల్ పామ్ గెలలు, రానున్న నాల్గవ సంవత్సరం నుంచి 30 సంవత్సరాలవరకు దిగుబడి వస్తుందన్నారు. ప్రస్తుతం ఇతర దేశాలనుంచి ఆయిల్ దిగుమతి చేసుకుంటుందన్నారు. ఆయిల్ పామ్ తోటలు అధికంగా వేయడం వలన ఆయిల్ మనమే ఉత్పత్తి చేసుకోవచ్చన్నారు. దీని వల్ల రైతులకు దీర్ఘకాలికంగా స్థిర ఆదాయం లభించే అవకాశం ఉంది. రైతులకు పూర్తి స్థాయి అవగాహన కల్పించి, జిల్లాలో మరింత దిగుబడిని పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశించారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో ఇప్పటికే 7 వేల ఎకరాల్లో ఆయిల్ ఫామ్ పంట సాగు జరిగిందని, ఆయిల్ పామ్ తోటలను విస్తృతంగా పెంచడం ద్వారా మనమే అవసరమైన ఆయిల్‌ను ఉత్పత్తి చేసుకోగలమని అభిప్రాయపడ్డారు. జిల్లాలో 60 వేల మంది రైతులు 10 ఎకరాల పొలం కలిగిన ఉన్నారని వారందరూ ఆయిల్ ఫామ్ సాగు పై దృష్టి సారించాలని, రైతు పంటల మార్పిడి పద్ధతిలో ఆయిల్ పామ్‌ను చేర్చడం వల్ల వారికీ స్థిరమైన ఆదాయం లభించవచ్చు అని కలెక్టర్ సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ఉద్యాన శాఖ అధికారి వెంకటేశం, తహసిల్దార్ యూసఫ్ అలీ ఉన్నారు.

# గద్వాల ప్రజలకు ఎల్లప్పుడూ రుణ పడి ఉంటా

■ గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డి ■ లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ పత్రాలను అందజేసిన ఎమ్మెల్యే



ఇళ్ల పత్రాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి

**గద్వాల టౌన్, జూలై 2, ప్రభాతవార్త:** అర్హులైన లబ్ధిదారులకు ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి ఇందిరమ్మ ఇళ్ళ ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు. గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గద్వాల మండలానికి సంబంధించిన ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయిన వారికి ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నాకు రాజకీయ భవిష్యత్తును ఇచ్చిన గద్వాల మండలం ప్రజలు ఎల్లప్పుడూ రుణ పడి ఉంటానని, గతంలో ఈ ప్రాంతంలోని ప్రజలకు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొనే వారు కానీ నేను ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుండి మీ ప్రాంతంలోని ప్రజల అబివృద్ధి కొరకు కృషి చేయడం జరిగిందన్నారు. వచ్చిన ప్రభుత్వంతో వప్పించి ప్రభుత్వం నుండి నిధులను తీసుకొచ్చి ఈ ప్రాంత అభివృద్ధి కొరకు సాయి శక్తుల కృషి చేయడం జరిగినదన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి , ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల ప్రకారం ఆరు గ్యారెంటీ లో భాగంగా ఇప్పటికే రెండు గ్యారెంటీ లను పూర్తి చేయడం జరిగిందని, మహిళా ఫ్రీ, 500 రూపాయల సబ్సిడీ గ్యాస్ సిలిండర్ల, 200 యూనిట్ల ఉచిత కరెంటు, రైతులకు రైతు రుణమాఫీ, రైతు బంధు, రేషన్ కార్డులు, సన్న బియ్యం, అందించడం జరుగుతుందన్నారు. ఎన్నో ఏళ్లుగా పేద ప్రజలు సొంత ఇంటి లేక కూలి గుడిసెలో నివసిస్తున్న వారికి ప్రభుత్వము దూర దృష్టితో ఆలోచించి ఐదు లక్షల రూపాయలు ఖర్చుపెట్టి ఇందిరమ్మ ఇల్లు ద్వారా ప్రతి నిరుపేద కుటుంబానికి 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇల్లును కట్టించి ప్రతి ఒక్క పేద ప్రజల సొంతింటి కలను ఇందిరమ్మ ఇల్లు తోనే సాధ్యమవుతుందన్నారు.గద్వాల నియోజకవర్గలో మొదటి విడతగా 3500 ఇండ్లు మంజూరు కావడం జరిగిందనీ,ఇందులో గద్వాల మండలానికి 303 ఇండ్లను కేటాయించడంతో ఇల్లు లేని పేద ప్రజలకు ప్రతి ఒక్కరూ కచ్చితంగా ఇంటి నిర్మాణం చేసుకోవాలనీ, ఎవరికీ మధ్యవర్తి లేకుండా ప్రభుత్వము నుంచి వచ్చే డబ్బులను వారి ఖాతాలోని జమ కావడం జరుగుతుందనీ, సొంతింటి కల నెరవేర్చు కోవాలన్నారు. ఎవరు కూడా ఆందోళన పడాల్సిన అవసరం లేదనీ, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందుతాయనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్,మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, పటేల్ ప్రభాకర్‌రెడ్డి రమేష్ నాయుడు, మాజీ ఎంపీపీలు ప్రతాప్ గౌడ్, రాజారెడ్డి మాజీ జడ్పిటిసి రాజశేఖర్, పిఏసి ఎస్ ఛైర్మన్ తిమ్మారెడ్డి, నాయకులు గోపిరెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, భాస్కర్ రెడ్డి,చక్రధర్, మజీద్, అశోక్ రెడ్డి, సత్య రెడ్డి, రంగన్న, నీలేశ్వర్ రెడ్డి,వెంకట్‌రాములు, లక్ష్మీ మకాంత్‌రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ



ఆరోగ్య ఉప కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న డిఎంహెచ్ఓ

**నారాయణపేట ప్రతినిధి, జూలై 2 ప్రభాతవార్త:** జిల్లాలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.కె. జయచంద్ర మోహన్ కోటకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని పేరపళ్ళ ఉపకేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఉపకేంద్రంలోని అన్ని రకాల రికార్డులను పరిశీలించడం జరిగింది ఉపకేంద్రములో నిర్వహించవలసిన రికార్డుల జాబితా ఉప కేంద్రంలో పెట్టాలని సూచించడం జరిగింది. అదేవిధంగా అక్కడ విచ్చేసినటువంటి గర్భిణీ స్త్రీలకు, 30 సంవత్సరాల పైబడిన వారికి, కిశోర బాలికలకు, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆరోగ్య సూత్రాలు ప్రతి ఒక్కరూ పాటించడం వల్ల రోగాలకు దూరంగా ఉండడం జరుగుతుందని జీవనశైలి అలవాట్ల వల్లనే మనుషులకు జబ్బులు వస్తాయని, మనము తినే ఆహార పదార్థాలు త్రాగే నీరు పరిశుద్ధంగా ఉంటే జీవన శైలి సరిగా పెట్టుకోవడం వల్ల ఎలాంటి అనారోగ్య పరిస్థితికి దరిచేరరు అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.కె. జయచంద్ర మోహన్‌తో పాటు ఎన్సీడీ జిల్లా కోఆర్డినేటర్ విజయకుమార్ ఎమ్మెల్యే ఎంఎల్‌హెచ్‌పి శిరీష ఆరోగ్య కార్యకర్త సుజాత ఆశా కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందేలా విద్యాబోధన సాగించాలి

**స్టేట్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిషన్ చైర్పర్సన్ సీతాదయాకర్‌రెడ్డి**



విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న స్టేట్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిషన్ చైర్‌పర్సన్ సీతాదయాకర్ రెడ్డి

**బిజినేపల్లి, జూలై2 ప్రభాతవార్త:** విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందేలా విద్యాబోధన సాగించాలని స్టేట్ చైల్డ్ ప్రొటెక్షన్ కమీషన్ చైర్పర్సన్ సీతాదయాకర్ రెడ్డి ఉపాధ్యాయులకు సూచించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను బుధవారం కమీషన్ సభ్యులతో కలిసి సందర్శించి బాలికలకు అందుతున్న పౌష్టికాహారం, విద్యబోధన, మౌళిక వసతుల కల్పనను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. లింగ వివక్షత లేకుండా మగవారితో సమానంగా అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. పాఠశాల విద్య భవిష్యతుకు పునాదిగా మలచుకోవాలన్నారు. సమాజంలోని మంచి చెడులపై అవగాహన కల్గి ఉండి నిర్ణయాలు తీసుకోవాలని తెలిపారు. ఎక్కడైనా ధైర్యంగా అడుగు వేస్తేనే విజయం సాధిస్తామని పురుషుల కన్నా మహిళలే అన్ని రంగాల్లో రాణించగలరనే విధంగా ప్రతిరంగంలో ప్రతిభ చూపాలని ఉద్బోదించారు. పదవ తరగతి తర్వాత బాలబాలికలు చెడు అలవాట్లకు, చెడు వ్యసనాలకు లోనవ్వకుండా లక్ష్యంతో చదివి ఉన్నత స్థాయికి ఎదిగి ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకరావాలని అన్నారు. అలాగే ఉన్నత పాఠశాలను ఇంటర్ వరకు అప్‌గ్రేడ్ చేసేలా ప్రభుత్వం ఆలోచిస్తుందని త్వరలో ఆదిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. పాఠశాలలో మరుగుదొడ్లు, ప్రహారి, సరిపడ బోధన సిబ్బంది ఉండడంతో పాటు గతేడాది వందశాతం ఉత్తీర్ణతతో పాటు ఐదు వందలకు పైగా మార్కులు సాదించిన విద్యార్థులను అభినందించారు. ఎలాంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకొస్తే నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఆమె వెంట కమీషన్ సభ్యులు వేదన్‌కుమార్, ప్రేమలత అగర్వాల్, అపర్ణ, సరిత, వందన, లక్ష్మణ్ గౌడ్, డీఈవో రమేష్‌కుమార్, నాయబ్ తహసీల్దార్ చిక్కుడు రవికుమార్, ఎంఈవో రఘునాద్ శర్మ. జీహెచ్‌ఎం నివేదిత తదితరులు ఉన్నారు.

## విద్యుత్ నియంత్రికల సేవా కేంద్రాన్ని పరిశీలించిన ఎస్ఈ



విద్యుత్ నియంత్రిక సిబ్బందితో మాట్లాడుతున్న ఎస్ఈ

**నారాయణపేట ప్రతినిధి, జూలై 2 ప్రభాతవార్త;** నారాయణపేట డివిజన్ పరిధిలో ఉన్న విద్యుత్ నియంత్రిక సేవా కేంద్రంలో పని చేయని నియంత్రికలు ఏవిధంగా ఈ సేవా కేంద్రంలో మరమ్మత్తు పనులు జరుతున్నాయని స్థానిక ఎస్ఈ వెంకటరమణ, ఏడిఈ శ్రీనివాస్‌లు బుధవారం స్థానిక శ్యాసన్ పల్లి రోడ్డు మార్గంలో ఉన్న కేంద్రంలో రైతులకు అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ రంగంలో ఉపయోగించే విద్యుత్ నియంత్రికలు ఓవర్ లోడ్ తోకాని, ఎర్తింగ్ సరిగా లేక కాలిపోయిన వాటిని రైతులు ట్రాక్టర్లపై నారాయణపేట ఎస్‌పీఎమ్. సెంటర్‌కు తీసుకొని వస్తారు. వాటిని ఈ సేవా కేంద్రంలో ఇక్కడ ఉన్న సిబ్బంది మరమ్మత్తు పనులు రైతులకు ఏవిధంగా అందుతున్నాయని ఎస్.ఈ. వెంకటరమణ రైతులతో స్వయంగా సంభాషణ చేశారు. దామరగిద్ద, ధన్వాడ, కంసన్పల్లి రైతులతో మాట్లాడారు. ఈ నియంత్రికలు మరమ్మత్తు పనులు సరిగ్గా అందుతున్నాయాలేదా అని వారితో నేరుగా మాట్లాడి తెలుసుకున్నారు. అలాగే ఇటీవల విఐపి. ఫీడర్, కలెక్టరేట్ కార్యాలయం మార్గంలో విద్యుత్ తీగల వెంబడి ఉన్న చెట్లను తొలగించారు.త్వరలోనారాయణపేటలో వచ్చే నెలలో గణేష్ మండపాల ఏర్పాట్ల విషయమై ముందస్తూ చర్యలలో భాగంగా గణేష్ మార్గ్, సరాఫ్ బజార్ ప్రాంతాల్లో ఉన్న విద్యుత్ స్తంభాల తీరును నూతన ఎస్ఈ పరిశీలించారు. ఈ ప్రాంతంలో మంటపాలకు ఉపయోగ పడేవిధంగా నూతన కేబుల్ లైన్ రెండు వైపులా ఏర్పా టుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాల్సిందిగా ఎస్ఈ స్థానిక ఏఈ మహేష్ గౌడ్‌ను ఆదేశించారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ఈ గణేష్ మార్గ్‌లో కేబుల్ వైర్‌ను వేయాల్సిందిగా ఎస్ఈ. ఏడి., ఏఈలకు తెలిపారు. త్వరగా ప్రతిపాదనలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏడిఈ శ్రీనివాస్, ఏఈ మహేష్ గౌడ్‌లు ఉన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన అధికారులు

**బిజినేపల్లి, జూలై 2 ప్రభాతవార్త :** పాలెం ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాన్ని జిల్లా టీకాల అధికారి డా. రవి కుమార్ నాయక్,స్థానిక వైద్యాధికారి డా. ప్రియాంక బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామంలోని గర్భిణీ స్త్రీలు పిల్లల కు వ్యాధి నిరోధక టీకాలు సకాలంలో అందుతున్నాయా లేదా అని తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించి, షుగర్ బిపి పేషెంట్లకు అందుతున్న సేవల పై ఆరా తీశారు. స్టాప్ డయేరియా క్యాంపెయిన్ 2025 గురించి తెలుసుకున్నారు. జూన్ 16 నుండి జూలై 31 వరకు నిర్వహించే కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా 0 నుండి ఐదు సంవత్సరాలలోపు చిన్నారులు ఉన్న ప్రతి ఇంటికి వెళ్లి ముందస్తుగా రెండు ఓఆర్ఎస్ ప్యాకెట్లను , 14 జింక్ మాత్రలను అందజేయాలని సూచించారు. అన్ని అంగన్వాడి కేంద్రాలలో ఆరోగ్య ఉప కేంద్రాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఓఆర్ఎస్ జింకు కారణాలు ఏర్పాటు చేయాలని సూచించారు. 10 నుండి 12 కుటుంబాలను ఒక దగ్గర సమావేశపరిచి డయేరియా నివారణ పరిశుభ్రమైన నీరు చేతుల పరిశుభ్రత ,ఓఆర్ఎస్ ద్రావణం తయారు చేసే విధానం వయస్సును బట్టిఎంత పరిమాణం ఇవ్వాలో ప్రజలకు అవగాహన కలిగించాలని సూచించారు. వైద్యాధికారి డా. ప్రియాంక మాట్లాడుతూ విధుల పట్ల బాధ్యతగా ఉండాలని సూచించారు. ప్రతి శుక్రవారం పొడి దినం (డ్రై డే) ప్రతి ఒక్కరూ నిర్వహించాలని సూచించారు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని సూచించారు. కార్యక్రమంలో ఎంపీహెచ్ఓ బాదం రాజేశ్వర్, హెల్త్ అసిస్టెంట్ గోవర్ధన్, ఏఎన్ఎం గజవర్ధనమ్మ, మల్లిక ఆశా వర్కర్లు జయమ్మ, పార్వతి, విజయలీల, వరలక్ష్మి, శమిం పాల్గొన్నారు.

## మొహరం ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి

**కోయిలకొండ, జులై2 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కోయిలకొండలో జరగబోతున్న మొహరం ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఎస్సై తిరు పాజి నిర్వాహకులకు, గ్రామస్తులకు సూచించారు. బుధవారం మండల ఎంపీడీవో కార్యాలయంలో మోహరం ఉత్సవాల సందర్భంగా శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎస్సై తీరు పాజి, మండల తహసిల్దార్ రాజా గణేష్, ఎంపీడీవో కాళ ప్ప హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొహరం ఉత్సవాలకు భక్తులు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున రావడం జరుగుతుందన్నారు. భక్తులకు కావలసిన అన్ని సౌకర్యాలను మొహరం ఉత్సవ నిర్వాహకులు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు జి. రవీందర్, వై.విద్యాసాగర్ గౌడ్, వేముల జగన్, వేముల విక్రం తేజ్ గౌడ్, బండి నాగరాజు, ఆలయ నిర్వాహకులు మొల్ల జాఫర్, షఫీ రాహుఫ్, ఫజల్, సోహెల్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం

**దామరగిద్ద, జూలై 2 ప్రభాతవార్త:** దామరగిద్ద మండలంలోని గడిముస్కన్‌పల్లి గ్రామంలో నేడు ఉదయం 10 గం.లకు బీఆర్ఎస్ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశము ఉంటుంది. ఈ కార్యక్రమానికి పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు యస్.రాజేందర్ రెడ్డి హాజరు కానున్నారు. రానున్న స్థానిక ఎన్నికల సందర్భంగా ప్రతి గ్రామంలో పార్టీని బలోపేతం చేయాలని ప్రజల తరఫున భారాస పార్టీ, మన నాయకులు యస్.రాజేందర్ రెడ్డి ఎల్లప్పుడు పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నారని కార్యకర్తలలో నూతన ఉత్సాహం నింపాలని మన పార్టీ సన్నాహక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని పార్టీ నాయకత్వం నిర్ణయించడం జరిగింది. కావున పార్టీ సీనియర్‌నాయకులు, మాజీ ఎంపీపీలు,మాజీ జడ్పీటీసీలు,మాజీసర్పంచులు,మాజీ ఉపసర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు కార్యదర్శులు మాజీ వార్డ్ నెంబర్లు,మాజీ రైతుబంధు అధ్యక్షులు, సభ్యులు, కార్యకర్తలందరూ తప్పకుండా కార్యక్రమంలో పాల్గొని పార్టీ ఉనికిని చాటి చెప్పాలని విజయవంతం చేయగలరని మండల బీఆర్ఎస్ అధ్యక్షులు జి.సుభాష్,ప్రధాన కార్యదర్శి చందు ముదిరాజ్ పేర్కొన్నారు.

## రోడ్లు, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలి

**అదనపు కలెక్టర్‌కు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ వినతి**

**నారాయణపేట టౌన్, జులై2 ప్రభాతవార్త:** నారాయణపేట పటణంలోని 17, 22 వార్డుల్లో నెలకొన్న డ్రైనేజీ,అంతర్గత రోడ్లు స్పీడ్ బ్రేకర్ల సమస్యలపై బుధవారం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నందు నామాజీ మాట్లాడుతూ రెండు వార్డుల్లో పారిశుద్ధం పూర్తిగా లోపించిందని చిన్న పాటి వర్షానికే మురుగు నీటి రోడ్లపై పారుతుందని వివరించారు. అలాగే రోడ్లు గుంతల మయం అయ్యాయని దాంతో ప్రజలు నడవడానికి నరకయాతన అనుభవిస్తున్నారనీ అన్నారు. స్పీడ్ బ్రేకర్లు లేక వాహనాలు వేగంగా వెళుతున్నాయి ప్రమాదాలుజరుగుతున్నాయని వివరించారు. ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని విన్నవించారు.సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అర్జున్ మిస్కిన్,చేతన్,నరేష్ పవార్ తదితరులు పాల్గొన్నారు.

## రెండు బైకులు ఢీకొని వ్యక్తి మృతి

**దేవరకద్ర, జులై 2 ప్రభాతవార్త:** రెండు మోటార్ సైకిల్‌లు ఢీకొని వ్యక్తి దుర్మరణం చెందిన సంఘటన మహబూబ్ నగర్ మండల పరిధిలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కౌకుంట్ల మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ సలీం కుమారుడైన మహమ్మద్ నిసార్ 32 సంవత్సరాలు వృత్తిరీత్యా సైకిల్ మెకానిక్ గా పెబ్బేరు లో జీవనం సాగిస్తున్నాడు. బుధవారం తన సొంత గ్రామం కౌకుంట్ల నుండి తన బైక్ పై మహబూబ్ నగర్ వైపు వెళ్ళుతుండగాఅదే సమయంలో ఇద్దరు యువకులు మోటార్ సైకిల్ పై మహబూబ్ నగర్ నుండి దేవరకద్ర వైపు వస్తు న్నారు. ధర్మపూర్ గ్రామ స్టేజి వద్ద రెండు బైకులు ఎదురెదురుగా ఢీకొనడంతో మహమ్మద్ నిసార్ అక్కడికక్కడే మృతి చెందాడు. కేశపూర్ తాండ మోహన్, మాచన్ పల్లి తాండ కు చెందిన యువ కులకు తీవ్రగాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించారు. మృతి చెందిన వ్యక్తిని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించారు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నట్లు సమాచారం.

## ఉరి వేసుకుని వివాహిత ఆత్మహత్య

**అయిజ, జూలై2, ప్రభాతవార్త;** పట్టణంలోని రాయచూరు చౌరస్తాలో నివాసం ఉంటున్న వివాహిత భువనేశ్వరి (23) ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన బుధవారం వెలుగులోకి వచ్చింది స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం అయిజ కు చెందిన భువనేశ్వరికి వారి సమీప బంధువు వెంకటేష్ తో మూడేళ్ల క్రితం వివాహం జరిగిందని భార్యాభర్తలు వేరుగా ఉంటూ కాపురం చేసుకుంటున్నారు. వెంకటేష్ కిరాణా దుకాణంలో పనిచేస్తూ భార్యను పోషిస్తున్నాడు.పెళ్లై మూడేళ్లైనా పిల్లలు కాలేదని భార్యాభర్తలు మనస్థాపంతో చాలాసార్లు బాధపడ్డారు. ఈ విషయంపై తీవ్ర మనస్థాపానికి గురైన భువనేశ్వరి మంగళవారం రాత్రి భర్త ఇంటకి రాకముందు ఫ్యాన్ కు ఉరివేసుకుంది. వెంకటేష్ ఇంటికి వచ్చి తలుపు తీయాలని భార్యను పిలవగా స్పందించకపోవడంతో అనుమానంతో వాకిలి పగలగొట్టాడు. భువనేశ్వరి అపస్మారక స్థితిలో ఫ్యానుకు వేలాడుతూ కనిపించింది. స్థానికుల సహాయంతో ఆమెను గద్వాల ఆసుపత్రికి తరలించారు. డాక్టర్లు పరీక్షించి మృతి చెందినట్లు ధ్రువీకరించారు. శవానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. మృతురాలి తండ్రి శ్రీనివాసులు ఫిర్యాదు మేరకు బుధవారం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాసరావు తెలిపారు.

## 44వ సారి రక్తదానం


రక్తదానం చేస్తున్న డాక్టర్ టంకరి శివప్రసాద్ యాదవ్

**మహబూబ్‌గర్ జూలై 2, ప్రభాతవార్త:** మహబూబ్‌గర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గంలోని చిన్న రాజమూర్ గ్రామానికి చెందిన నవీన్ అనే యువకుడు పొలం పనులు చేస్తుండగా పాము కాటు వేసింది. అతను వెంటనే వారి కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో జిల్లా కేంద్రంలోని "ప్రభుత్వ ఆసుపత్రిలో" చికిత్స కోసం చేర్పించారు. అతనికి రక్త పరీక్షలు నిర్వహించిన వైద్యులు అతనికి "ఓపాజిటివ్" రక్తంచాలా తక్కువగా ఉందివెంటనే రక్తం ఎక్కించాలనీ నిర్ధారించారు. ఈ విషయాన్ని వారి కుటుంబ సభ్యులు "రామచంద్రపూర్" గ్రామానికి చెందిన "సహాయ ఫౌండేషన్" వ్యవస్థాపక అధ్యక్షులు "డాక్టర్. టంకరి శివప్రసాద్ యాదవ్" కి సమాచారం ఇవ్వడంతో వెంటనే స్పందించి ముందుకు వచ్చి"ఓపాజిటివ్" రక్తదానం చేయడం జరిగింది. రక్తదాత అయినా"శివప్రసాద్ యాదవ్"గారు నవీన్ ప్రాణాలు కాపాడినందుకు వారి కుటుంబ ధన్యవాద్ ములు తెలియజేశారు. అనంతరం "శివప్రసాద్ యాదవ్" గారు మాట్లాడుతూ దీంతో కలిపి ఇప్పటి వరకు "44సార్లు రక్తదానం"చేశానని అదేవిధంగాభవిష్యత్తులో మరెన్నో నావల్ల సమాజానికి ఉపయోగపడేసేవ కార్యక్రమాలుసహాయ సహకారాలు అందించడంలో ముందుంటానని తెలియజేశారు.

## గిరిజనుల సంక్షేమానికి ప్రత్యేక క్యాంపులు

◆ జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కె.జనార్ధన్


మాట్లాడుతున్న జిల్లా గిరిజన అధికారి శాఖ జనార్ధన్

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 2, ప్రభాతవార్త:** గిరిజనుల వికాసానికి, సామాజిక, ఆర్థిక అభ్యు న్నతికి అమలు చేస్తున్న పిఎం ధర్తి ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ పథకం కింద జిల్లాలో గుర్తించిన 25 గిరిజన ఆవాసాలలో ఈ నెల 25 నుండి అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కె.జనార్ధన్ తెలిపారు. ఈ సదస్సులలో భాగంగా గురువారము మహమ్మదాబాద్ మండలంలోని సంగయ పల్లి గ్రామములో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమములో వివిధ శాఖల అధికారులు పాల్గొని, జిల్లా గిరిజన మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వము ద్వారా ప్రకటించబడిన ప్రధాన మంత్రి జన జాతీయ ఆదివాసి న్యాయ మహ అభియాన్ దర్తి అభా జన జాతీయ గ్రామ ఉత్కర్ష అభియాన్ పథకముల పై అవగాహన కల్పించారు. అలాగే కార్యక్రమము క్రింద ఆధార్ కార్డు, ఆహార భద్రత కార్డు, ఆయుష్మాన్ భారత్ కార్డు, కులం సర్టిఫికెట్లు, కిసాన్ క్రెడిట్ కార్డు, జన్ ధన్ బ్యాంక్ అకౌంట్ మొదలగునవి లేనివారి పేర్లు గుర్తించి, వారందరికి ఆయా సేవలు అందజేయుటకు దరఖాస్తులు స్వీకరించారు. ఈ సమావేశంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కె.జనార్ధన్, ఎల్డిఎం కల్వ భాస్కర్, ఎస్‌బిహెచ్ మహమ్మదాబాద్, మేనేజర్, రవీందర్, పంచాయతీ కార్యదర్శి కీర్తి, అధికారులు, గ్రామ పెద్దలు, లబ్దిదారులు పాల్గొన్నారు. వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యనిర్వాహక సదస్సుకు హాజరు కావాలి


మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

**శ్రీరంగాపూర్, జూలై 2 ప్రభాతవార్త :** వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు ఎం.రాజేంద్రప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ శుక్రవారం హైదరాబా దులోని లాల్ బహదూర్ స్టేడియంలో మధ్యాహ్నం 2 గంటలకు జరిగే కార్యనిర్వాహక సదస్సుకు ముఖ్య అతిథులుగా జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు మల్లికార్జున ఖర్గే జాతీయ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కుడు పిసిసి అధ్యక్షులు బి. మహేష్‌కుమార్‌గౌడ్ సారథ్యం లో కార్యనిర్వహక సదస్సు నిర్వహించడం జరుగుతుందని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు అయినందున చేపట్టిన పథకాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ను ప్రజలకు చేసినటువంటి సేవలు తెలియజేస్తూ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మనోధైర్యం నిలుపుతూ కాంగ్రెస్ పార్టీ నాయ కులు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయడం జరుగుతుంది. జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు వారి కార్యవర్గం, మండల అధ్యక్షులు, వారి కార్యవర్గం పట్టణ అధ్యక్షులు, గ్రామ అధ్యక్షుడు నాయకులు కార్యకర్తలు జిల్లా గ్రంథాలయ చైర్మన్ డిసిసిబి చైర్మన్లు, మార్కెట్ కమిటీ చైర్మన్లు వారి కార్యవర్గం మాజీ ప్రజా ప్రతినిధులు 15 మండలాలు 5 మున్సి పాలిటీలకు సంబంధించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మీ జాబితాలు పేర్లను రేపు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి మధ్యాహ్నం వరకు చేరే విధంగా చూడాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండలం పార్టీ అధ్యక్షులు రాములుయాదవ్, పట్టణ అధ్యక్షులు కుమ్మరి గోవిందు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రామచందర్, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు రాములు, మాజీ ఎంపిటిసి ఎల్లస్వామి, మండల ఉపాధ్యక్షులు రామరాజు, రైతు కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు నాగన్న, జిల్లా కాంగ్రెస్ నాయకులు రమేష్, అంజన్న తదితరులు పాల్గొన్నారు.

## నేటి ఆర్టీవో కార్యాలయ ముట్టడిని విజయవంతం చేద్దాం

◆ టియుసిఐ జిల్లా కార్యదర్శి బోయిన్‌పల్లి రాము

**నారాయణపేట టౌన్, జూలై2 ప్రభాతవార్త:** ఆటో కార్మికుల సమస్యలపై టీయూసీఐ ఆధ్వర్యంలో నేడు జరిగే నారాయణపేట్ జిల్లా ఆర్‌టీఓ కార్యాలయం ముట్టడికి అధిక సంఖ్యలో పాల్గొని సమస్యలపై గళమెత్తాలని టీయూసీఐ జిల్లా కార్యదర్శి బోయిన్‌పల్లి రాము, తెలంగాణ ప్రగతిశీల ఆటో అండ్ మోటర్ వర్కర్స్ యూనియన్ టీయూసీఐ అనుబంధం జిల్లా కార్యదర్శి బి. నర్సింహా ఆటో కార్మికులకు పిలుపునిచ్చారు. నేడు జరిగే కార్యక్రమానికి సంబంధించిన నారాయణపేటలోని అన్ని ఆటో స్టాండ్‌లలో కరపత్రాలతో ప్రచారం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అడుగడుగునా ఆర్టీఓ వేధింపులు, పోలీసుల దౌర్జన్యం రోజురోజుకు పెరుగుతున్నాయి. ఉపాధి కోసం ఆటోలు తెచ్చుకుంటే ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు చేస్తున్న నిర్వాహకం వల్ల ఆటోలు వదిలి వలసలు వెళుతున్నారన్నారు. లేదా ఆత్మహత్యలు చేసుకోవలసివస్తుందన్నారు. కార్మికులకు ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామన్నారు ఇంకా దాని ఊసు ఎత్తడం లేదన్నారు. రూ. 12 వేలు ఇస్తామన్నారు. ఇప్పటి వరకు ప్రభుత్వం స్పందించడం లేదు. పట్టణ కేంద్రంలో ఆటో అడ్డా సమస్యతో బాటు చాలా సమస్యలు ఉన్నాయన్నారు. ఈ సమష్యలన్ని పరిష్కరించాలని కోరుతూ నేడు ఆర్‌టీఓ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని పెట్టడం జరిగిందన్నారు. ఉదయం పదకొండు గంటలకు సింగారం గేట్ నుండి ఆటో ర్యాలీ ప్రారంభమై ఆర్‌టీఓ వరకు ర్యాలీ కొనసాగుతుందన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో వర్కర్స్ యూనియన్ యూనియన్ నాయకులు మాణిక్యప్ప, సాయిలు, చెన్నారెడ్డి, నాగప్ప, మల్లేష్, శ్రీకాంత్, నరసింహ, లక్ష్మణ్, రమేష్, వెంకటప్ప, ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

## వాకిటి శ్రీహరి అన్న సేవా సమితి ఆధ్వర్యంలో కంటి పరీక్షలు



**మక్తల్ టౌన్, జూలై2 ప్రభాతవార్త:** మక్తల్ మండలం జక్లేర్ గ్రామంలో రాష్ట్ర మంత్రివర్యులు డా. వాకిటి శ్రీహరి సహకారంతో రామ్‌రెడ్డి లయన్స్ హాస్పిటల్ వారు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. విజయవంతం అయింది. జక్లేర్ గ్రామంలో రైతు వేదిక ప్రాంగణంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో గ్రామ పరిసర ప్రజలు 100మందికి పైగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించగా 54 మందికి పైగా కంటి పొరల సమస్యలు ఉన్నట్లు గుర్తించి వారిని ఆపరేషన్ నిమిత్తం మహబూబ్‌నగర్ రామ్‌రెడ్డి లయన్స్ హాస్పిటల్‌ను ప్రత్యేక వాహనంలో తరలించడం జరిగింది, జక్లేర్ గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాలైన పులిమామిడి, గుడిగండ్ల, రామ సముద్రం ఇతర గ్రామాల నుంచి పెద్ద ఎత్తున వందల సంఖ్యలో ప్రజలు తరలివచ్చి ఉచిత కంటి వైద్య శిబిరంలో భాగంగా కంటి పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో వాకిటి శ్రీహరి అన్న సేవా సమితి సభ్యులు మహమ్మద్ నూరుద్దీన్, మహమ్మద్ హుస్సాముద్దీన్, మహమ్మద్ అఫ్రోజ్, నరసింహ వీరితోపాటు మక్తల్ మండలం మండలం జక్లేర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు బ్యాగరి నరసింహులు, మాజీ సర్పంచ్ బాల్ రెడ్డి, ఎన్.బాలు, రామ్మూర్తి, అమ్రేష్, రామలింగం, ఎన్.కృష్ణ, దాసరి బాబు, లయన్స్ హాస్పిటల్ వైద్య నిపుణులు జ్యోతి, సత్యం గౌడ్, రాజేశ్వరి, శ్రీలత, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# నీటి కాలుష్యాన్ని అరికట్టండి

◆ ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాల తయారీ వద్దు : టిపిసిసి ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్


కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న సంజీవ్ ముదిరాజ్

**మహబూబ్‌నగర్‌బ్యూరో, జూలై2 ప్రభాతవార్త:** పవిత్రమైన వినాయక చవితి సందర్భంగా నిమజ్జనం పేరుతో నీటి వనరులు కాలుష్యం అవుతున్నాయని, తద్వారా జీవకోటికి ముప్పు వాటిల్లుతుందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి ఏ.సంజీవ్ ముదిరాజ్ అన్నారు. బుధవారం మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. వినాయక చవితి సందర్భంగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో గణేష్ విగ్రహాలను తయారు చేయడాన్ని అడ్డుకోవాలని కోరారు. విగ్రహాల తయారీలో ప్రాణాంతకమైన కెమికల్స్ సీసం, మెర్క్యూరీ, కాడ్మియం వంటివి వాడుతున్నారని, వాటి వాడకం వల్ల మనుషులతో పాటు జంతు జీవరాశి ప్రమాదంలో పడుతుందని పేర్కొన్నారు. వినాయక ప్రతిమలను ప్లాస్టర్ ఆఫ్ పారిస్, కెమికల్స్ తో తయారు చేసి చెరువులు, కుంటలు, నదులు, రిజర్వాయర్లలో నిమజ్జనం చేయడం ద్వారా చేపలు మృత్యువాత పడటంతో పాటు వన్యప్రాణులు, జంతువుల ప్రాణాలు పోతున్నాయని అన్నారు. నీటి వనరులపై ఆధారపడి జీవిస్తున్న మత్స్య కార్మికుల బతుకులు ఎండమావిగా మారుతున్నాయని, తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. నీటి కాలుష్యంతో పాటు భూమి, గాలి కాలుష్యమై మనిషి మొనగాడకు ముప్పు వాటిల్లుతుందని పేర్కొన్నారు. పర్యావరణం సమతుల్యతకు ప్రతి ఒక్కరూ పాటుపడేలా వినాయక చవితికి ముందే ప్రజలకు అవగాహన కల్పించి ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వినాయక విగ్రహాలను తయారు చేయకుండా నివారణ చర్యలు చేపట్టాలని కోరారు. మట్టి వినాయకులను తయారు చేసి సాధారణమైన కలర్లను వాడేలా అవగాహన కల్పించాలని కోరారు. మట్టి వినాయకులను తయారుచేసి నిమజ్జనం చేసేలా యువజన సంఘాలు, ప్రజా సంఘాలను చైతన్య పరచాలని అన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల ద్వారా కలిగే నష్టాన్ని ఎన్జీవోలు, కుల సంఘాల నాయకులు, విద్యాసంస్థల ద్వారా అవగాహన కల్పించాలని కోరారు. నీటి వనరుల కాలుష్యాన్ని నివారించే ఉద్యమంలో యువతను భాగస్వాములను చేయాలని కోరారు. జిల్లా కలెక్టర్‌ను కలిసిన వారిలో జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం పర్సన్ ఇంఛార్జి గంజి ఆంజనేయులు, ఉమ్మడి జిల్లా మత్స్యకార్మికుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు గోనెల శ్రీనివాసులు, హన్వాడ మండల పండుగ సాయన్న కమిటీ ఉపాధ్యక్షుడు బాలు ముదిరాజ్ పాల్గొన్నారు.

## కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలి : సిపిఐ


సిసి రోడ్డుపై బైఠాయించి నిరసన తెలుపుతున్న సిపిఐ నాయకులు

**వనపర్తి, జూలై 2 ప్రభాతవార్త:** పట్టణంలోని నాసిరకంగా సిసి రోడ్లు నిర్మాణ చేసే కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం నాడు వనపర్తి పట్టణంలో టియుఎఫ్ ఐడిసి నిధులు రూ.55 కోట్లతో నిర్మిస్తున్న సిసి రోడ్ల నిర్మాణ పనులు కొన్ని వార్డుల్లో నాసిరకంగా ఉన్నాయని సిపిఐ ఆధ్వర్యంలో 20వ వార్డులో కంకర రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. పట్టణంలో 19 ,20 వార్డుల్లో నిర్మిస్తున్న రోడ్లను పరిశీలించారు. పనులు జరుగుతున్న తీరును ప్రజలను అడిగి తెలుసుకొని అసంతృప్తి వ్యక్తం చేశారు. నాసిరకం రోడ్లకు బాధ్యులైన కాంట్రాక్టర్లు, అధికారులపై చర్యలు తీసుకోవాలని రోడ్డు నాణ్యవంతంగా నిర్మించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్ మాట్లాడారు. పలు వార్డుల్లో రోడ్లను నిర్మించడం సంతోషమే అయినా కాంట్రాక్టర్లుపనులు నాసిరకంగా రోడ్డును నిర్మించటం దారుణం అన్నారు .అధికారుల పర్యవేక్షణ లోపం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ప్రజలు సైతం రోడ్ల నిర్మాణంపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. 19, 20 వార్డుల్లో రోడ్ల నిర్మాణానికి రెడీమిక్స్ సరిగా వేయకుండా మురుగునీరు పారిన నాసిరకం మట్టిని ఉపయోగిస్తున్నారు అన్నారు. 40ఎంఎం, 30ఎంఎం, కంకర మందం నిబంధనలకు అనుగుణంగా లేదన్నారు. పోసిన లూజ్ మట్టిపైన రోలర్ తిప్పటం లేదన్నారు. ప్రజల ప్రయోజనం కోసం కాకుండా కాంట్రాక్టర్లకు లాభాలు చేకూర్చేందుకు పనులు చేసినట్లు ఉందన్నారు. ఫోన్లో పర్యవేక్షణ అధికారులను నాణ్యత లోపంపై ప్రశ్నిస్తే అన్ని సవ్యంగా జరుగుతున్నాయనిని సమాధానం చెబుతున్నారన్నారు. కాంట్రాక్టర్లకు అధికారులు వత్తాసు పలుకుతున్నారని విమర్శించారు. నాసిరకంగా జరిగిన పనులకు బిల్లులు ఇవ్వద్దన్నారు. వేసిన నాసిరకం రోడ్లను తొలగించి, వేరే కాంట్రాక్టర్‌తో నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా రోడ్లు వేయించాలన్నారు. ఎమ్మెల్యే తూడి మెగారెడ్డి రోడ్ల నాణ్యతపై దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్ జరుగుతున్న పనులను పరిశీలించాలని కోరారు. పనులు జరుగుతున్న తీరుపై కాంట్రాక్టర్లు అధికారులతో సమీక్ష నిర్వహించాలన్నారు. ఇదే పద్ధతిన నాసిరకంగా సాగితే సిపిఐ ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి ఆందోళన చేపడతామన్నారు. ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు గోపాలకృష్ణ, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు చిన్న కురుమన్న, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పృథ్వినాదం, సిపిఐ పట్టణ మాజీ సహాయ కార్యదర్శి ఎర్రకురుమన్న, అరవిందు, భాను ప్రకాష్, బిఆర్ఎస్ నాయకులు బొడ్డుపల్లి సతీష్, స్వామి, వెంకటయ్య, అలివేల పాల్గొన్నారు.

## 6వ రోజు ధూమ్ర వారాహి అవతారం


అమ్మవారికి హారతిస్తున్న భక్తులు

**పెబ్బేరు, జూలై 2 ప్రభాతవార్త :** వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి శ్రీ వారాహి దేవి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. 6వ రోజు బుధవారం"ధూమ్రవారాహి" అవతారంతో అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ ఉత్సవాలను పురస్కరించుకొని ఆలయ అర్చకులు గోవర్ధనా చార్యులు మాట్లాడుతూ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి దేవాలయంలో ప్రతిష్ఠించిన శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి సన్నిధానంలో "శ్రీ వారాహి దేవి" నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా అమ్మవారికి ప్రతిరోజు సాయంత్రం 6:30 ని.లకు పూజా కార్యక్రమాలు ప్రారంభమవుతాయని తెలియజేశారు. 6వ రోజు "ధూమ్ర వారాహి" అవతారం అమ్మవారికి పంచామృతాలతో అభిషేకాలు, అష్టోత్తరం, పారాయణం, కుంకుమార్చన వివిధ కార్యక్రమాలతో పాటు అమ్మవారికి ప్రత్యేక అలంకరణతో భక్తులు దర్శనం ఇచ్చిందని ఆలయ అర్చకులు తెలియజేశారు. భక్తులు ప్రతి రోజు సాయంత్రం అమ్మవారి పూజా కార్యక్రమంలో పాల్గొనవచ్చని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు అమ్మవారికి భక్తి కీర్తనలు ఆలపిస్తూ"చీరె సారెతో అమ్మవారికి ఒడిబియ్యం"కార్యక్రమం ఏర్పాటు చేశారు. అనంతరం భక్తులందరూ కరములతో ఏకకాలం అమ్మవారికి మంగళ నీరాజనంతో హారతి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళలు, భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మా ప్లాట్లు మాకు ఇప్పించండి

తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేత

**దేవరకద్ర, జూలై, 2 ప్రభాతవార్త:** కౌకుంట్ల మండల కేంద్రంలో పేదలకు మంజూరు చేసిన ఇంటి స్థలాలను కేటాయించాలని, అధికారులు సమగ్ర విచారణ జరిపి పేదలకు న్యాయం చేయాలని బుధవారం తహసిల్దార్ సుందర్‌రాజ్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వేనెంబర్ 435 ఏలో ఉన్న భూమిని ప్రభుత్వం సేకరించినట్లు తెలిపారు. మొత్తం 206 మంది పేదలకు ఆ భూమిలో ప్లాట్లు చేసినట్లు పేర్కొన్నారు. అయితే ప్రభుత్వం నుంచి పూర్తిస్థాయిలో డబ్బులు తీసుకున్న వారు ఆ భూమిని తమదని పేర్కొంటూ సాగు చేసుకుంటున్నారని తెలిపారు. ఆ భూమికి సంబంధించిన వారు హైకోర్టుకు తప్పుడు సమాచారం ఇచ్చి ఒక ఆర్డర్ కాపీ తెచ్చుకొని ఆ భూమి మాది అని సాగు చేసుకుంటున్నారు. ఈ మధ్యనే మండలానికి ప్రభుత్వ ఆసుపత్రి మంజూరు అయింది. ఆసుపత్రికి మిగిలిన మూడు ఎకరాల 23 గుంటల్లో ఒక ఎకరా స్థలం సేకరించి కట్టాలని ప్రతిపాదించారు. అందుకుగాను కౌకుంట్ల గ్రామ ప్రజలందరూ కలిసి తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. వినతిపత్రంలో మొదట అట్టి భూమిని మొత్తం సర్వే చేయించాలని, అలాగే లబ్ధిదారులు కూడా హైకోర్టును ఆశ్రయించారని, రెండు మూడు రోజుల్లో స్టే వస్తుందని, గ్రామంలో గ్రామసభ జరిపి అట్టి ప్రభుత్వ ఆసుపత్రికి అనుమతులు ఇవ్వాలని వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన ముఖ్య నాయకులు, ప్లాట్ల లబ్ధిదారులు, యువకులు, రైతులు పాల్గొన్నారు.


తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న గ్రామస్తులు

## గ్రామాలను స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దాలి


సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

**ఇటిక్యాల, జూలై2 ప్రభాతవార్త:** గ్రామాలను స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దాలని రోడ్లు, డ్రైనేజీలు వంటివి పరిశుభ్రంగా ఉంచుకోవాలని వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా వర్షాకాలం నేపథ్యంలో గ్రామాలలోని ప్రభుత్వ స్థలాలు. కాళీ స్థలాలలో రోడ్ల వెంట మొక్కలను నాటాలని స్పెషలాఫీసర్ సునంద పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. బుధవారం మధ్యాహ్నం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లకు ఎంపీడీవో మహమ్మద్ అజార్ మోహియుద్దీన్ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాకు 4 వ తేదీ శుక్రవారం సెంట్రల్ టీం అధికారులు పర్యటించనున్నారని అందుకు గ్రామాలను పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని ప్రజలు ఇబ్బందులు పడకుండా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని అలాగే నదీతీర గ్రామాలు, వాగులు, చెరువులు ఉన్నగ్రామాల ప్రజలను అప్రమత్తంగా ఉండేలా చూసుకోవాలని ఉపాధి హామీ పథకం కింద చేపట్టే పనులపై పూర్తిస్థాయిలో పర్యవేక్షణ ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో శివ జ్యోతి. గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు చెక్కుల పంపిణీ


సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి

**బిజినేపల్లి, జూలై 2 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ప్రజలకు ఆర్థిక సహాయం అందించడం ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్‌రెడ్డి అన్నారు. ఆయా గ్రామాలకు సమందించిన 44 కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న వారు, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వానికి ప్రజల సంక్షేమమే ప్రధానం అని అందుకే, అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలను అందించే బాధ్యత అధికారులదే చెప్పారు. ఎవరైనా పథకానికి దూరంగా ఉంటే, వారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని ఎలాంటి సమస్య వచ్చినా, మీ ఎమ్మెల్యేగా నేను మీకు అండగా ఉంటానుఅని పేర్కొన్నారు. కార్యక్రమంలో మిద్దె రాములు, అమృత్‌రెడ్డి, తిరుపతయ్య, రామకృష్ణ, వెంకటస్వామి వాల్య నాయక్, చంద్ర గౌడ్, నరేందర్ గౌడ్, ఈశ్వర్, నజీర్ పాషా, పరశురాములు తదితరులున్నారు.

## యువతి అదృశ్యం

**నవాబుపేట, జూలై 2 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఇప్పుటూరు గ్రామానికి గుర్రం సత్తయ్య తన కూతురు మంగళవారం ఉదయం నుండి కనపడడం లేదని పోలీ సులకు ఫిర్యాదు చేశాడు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం ఇప్పటూరు గ్రామానికి గుర్రం సత్తయ్య కూతురు ఇంటర్ పూర్తి చేసి ఇంటి దగ్గరే ఉంటున్న యువతి మంగళవారం ఉదయం నుండి కనిపించకుండా పోయిందని యువతి కుటుంబ సభ్యులకు అదే గ్రామానికి చెందిన సన్నాల ప్రవీణ్‌పై అను మానం ఉందని యువతి తండ్రి పోలీసులను ఆశ్రయించాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ

**మద్దూర్, జూలై 2 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా మద్దూర్ మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలో బుధవారం మున్సిపల్ కమిషనర్ మాజీ ఎంపీపీ సంజీవ్ కుమార్ ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గులు వేశారు. అనంతరం మాజీ ఎంపీపీ సంజీవ్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల కోసం ఐదు లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇళ్ళను కట్టిస్తున్న ఘనత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికే దక్కుతుందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఊరపందుల యజమానులకు కౌన్సిలింగ్

**మద్దూర్, జూలై 2 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా మద్దూరు మున్సిపాలిటీలో పలు వార్డుల్లో విచ్చలవిడిగా తిరుగుతున్న ఊర పందులను ఊరిలో లేకుండా చూడాలని పందుల యజమానులను కమిషనర్ పిలిపించి వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. రెండు రోజుల్లో మద్దూర్‌లో పందులు లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత మీదేనని లేనియెడల మున్సిపాలిటీ చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని కమిషనర్ హెచ్చరించారు.

## రోడ్డు సమస్య పరిష్కారానికై ఎమ్మెల్యేను కలిసిన నాయకులు

**బాలానగర్, జూలై 2 ప్రభాతవార్త:** బాలానగర్ మండలంలోని పెద్దబాయి తండా గ్రామపంచాయతీ పరిధిలో జడ్పీ రోడ్డు నుండి గౌతమ్‌పల్లి తాండ వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనుల జాప్యం పై తిరుమలగిరి నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి తక్షణమే స్పందించి, ప్రస్తుతం ఉన్న రోడ్డు కాంట్రాక్టర్ బిఆర్ఎస్ పార్టీకి చెందిన వాడని, ఆ రోడ్డు కాంట్రాక్టర్‌ను బ్లాక్ లిస్టులో చేర్చి రెండు రోజుల్లో రోడ్డు పనులను సందర్శించి, రోడ్డు నిర్మాణ పనులు తొందరలోనే పూర్తి చేయిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో తిరుమలగిరి, మాజీ ఎంపిటిసి వెంకట్ రామ్ నాయక్, మాజీ వార్డు సభ్యులు రవీందర్ నాయక్, పుల్యానాయక్, శ్రీనాథ్ నాయక్, వీరేందర్‌నాయక్, శ్రీనివాస్, గౌతంపల్లి తండా వాసులు ఉన్నారు.

## కేజీబీవీ నూతన భవన ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే రాక

**కోయిలకొండ, జూలై 2 ప్రభాతవార్త :** నారాయణపేట ఎమ్మెల్యే డా. చిట్టెం పర్ణిక రెడ్డి నేడు మండల కేంద్రమైన కోయిలకొండకు వస్తున్నారని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వై.విద్యాసాగర్ గౌడ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో పలు గ్రామాల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను ఎమ్మెల్యే పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అనంతరం కస్తూర్బా గాంధీ గురుకుల విద్యాలయం నూతన భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, పార్టీ నాయకులు, పెద్ద ఎత్తున రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## సామాజిక కార్యకర్తను అభినందించిన ఎమ్మెల్యే

**వనపర్తి రూరల్, జూలై 2 ప్రభాతవార్త:** వనపర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు బుధవారం ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి చేతుల మీదుగా నూతనంగా జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులుగా వెంకట్ గౌడ్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఎమ్మెల్యే వారిని శాలువాతో సన్మానించడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వెంకట్ గౌడు గత కొన్ని సంవత్సరాల నుండి సామాజిక కార్యకర్తగా ఎన్నో సేవా కార్యక్రమాలలో పాలుపంచుకొని ప్రజలకు తన వంతు సహకారాన్ని అందిస్తూ ప్రజలకు అందుబాటులోఉంటూ ప్రభుత్వ కార్యక్రమాలలో పాలు పంచుకొని ప్రజల సమస్యలను ప్రభుత్వానికి చేరే విధంగా పత్రిక రంగంలో కూడ తన సేవలను కొనసాగిస్తూ ఉండడం అభినందనీయమని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండి మరిన్ని సేవ కార్యక్రమాలు అందించాలని ఆయన కోరారు.

## బస్సు సర్వీస్ నడపాలంటూ డీఎంకు వినతి

**చిన్న చింతకుంట, జూలై2 ప్రభాతవార్త:** మండల కేంద్రం మీదుగా శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానం, గూడూరు, తిరుమలాపూర్ ,అప్పంపల్లి గ్రామాల మీదుగా బస్సు సర్వీసును నడపాలని ఆర్టీసీ డిఎంకు వినతిపత్రం అందజేసినట్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ స్వరూప రాణి బుధవారం తెలిపారు. గూడూరు, తిరుమలాపూర్, అప్పంపల్లి గ్రామాలకు చెందిన ఇంటర్ విద్యను అభ్యసించేందుకు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వచ్చే విద్యార్థులకు సరైన బస్సు సౌకర్యం లేక ప్రభుత్వ జూనియర్ కళాశాలకు రావడంలేదని వినతిపత్రంలో పేర్కొన్నట్లు ఆమె తెలిపారు. ఆర్టీసీ అధికారులు స్పందించి ఆర్టీసీ బస్ సర్వీసును మండల కేంద్రం మీదుగా నడపాలని ఆమె కోరారు.

## కోయిలకొండ మండల బిజెపి కిసాన్ మోర్చా అధ్యక్షుడుగా ఆనంద్ రెడ్డి

**కోయిలకొండ, జూలై 2 ప్రభాతవార్త:** కోయిల్ కొండ మండల బిజెపి కిసాన్ మోర్చా అధ్యక్షులుగా మల్కాపూర్ గ్రామానికి చెందిన ఆనంద్ రెడ్డి నీ నియమిస్తూ నియామక పత్రం అందించడం జరిగిందని మండల బిజెపి ప్రధాన కార్యదర్శి సూరారం పార్థసారథి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల బిజెపి అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు మండల బిజెపి కిసాన్ మోర్చా అధ్యక్షులుగా ఆనంద్ రెడ్డిని నియమించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన కిసాన్ మోర్చా అధ్యక్షుడు ఆనంద్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో రైతు సమస్యల పరిష్కారం కోసం పోరాటం నిర్వహిస్తామన్నారు. రైతు సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున్న సబ్సిడీ పథకాలపై విస్తృతంగా ప్రచారం కల్పిస్తామన్నారు. నాపై నమ్మకం ఉంచి నన్ను మండల బిజెపి కిసాన్ మోర్చా అధ్యక్షుడిగా నియమించిన మండల బిజెపి నాయకత్వానికి, జిల్లా బిజెపి నాయకత్వానికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నేతలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన

**వెల్దండ, జూలై 2 ప్రభాతవార్త:** మండలంలోని గుండాల ఏకలవ్య పాఠశాలలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సైబర్ క్రైమ్ బ్రాంచ్ డీఎస్పీ గిరికుమార్ పాల్గొని మాట్లాడుతూ సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, గుర్తుతెలియని వ్యక్తులు చెప్పే మాటలను ఎట్టి పరిస్థితులలో నమ్మకూడదని, వ్యక్తిగత సమాచారం బ్యాంకు వివరాలతో పాటు ఆధార్ ఓటీపీ నెంబర్లను ఇతరులతో పంచుకోరాదని, సోషల్ మీడియాలో అపరిచిత వ్యక్తులతో స్నేహం చేయరాదని, విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టి సమాజం పట్లబాధ్యతగా ఉండాలనిఅత్యాశకు పోయి ప్రమాదంలో పడకూడదన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కోదం భాస్కర్, ఏఎస్ఐ జక్కులా పోలీస్‌సిబ్బంది, శ్రీను, కృష్ణ మహేష్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ

**వెల్దండ, జూలై 2 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రానికి చెందిన గడ్డం రామస్వామి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న గ్రామ మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్యగౌడ్ బుధవారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి మృతునికి పూలమాలలు వేసి కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. మట్ట వెంకటయ్య గౌడ్ బాధిత కుటుంబ సభ్యులకు రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. కార్యక్రమంలో ఎండి.రషీద్, తిరుపతిరెడ్డి, హమీద్, రమేష్, నాగేశ్వర్, కిష్టాలు, శ్రీను, యాదయ్య, రాజు, నాగార్జున, భరత్‌గౌడ్ ఉన్నారు.